www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -237 ఆదివారం 30 నవంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

## 'ఆపరేషన్ సాగర్ బంధు'..

**శ్రీలంకకు 12 టన్నుల సహాయ సామగ్రిని పంపిన భారత్**

**దిత్వా తుపాన్ బాధితుల కోసం శ్రీలంకకు భారత్ భారీ సాయం**

**వాయుసేన విమానంలో 12 టన్నుల సహాయ సామగ్రి తరలింపు**

**ఇప్పటికే నౌకల ద్వారా రేషన్, నిత్యావసరాల పంపిణీ**




హైదరాబాద్,**నవంబర్ 29ప్రజావినికిడి:**
దిత్వా తుపాన్ కారణంగా తీవ్రంగా నష్టపోయిన పొరుగు దేశం శ్రీలంకకు భారత్ తన సహాయ సహకారాలను విస్తరించింది. 'ఆపరేషన్ సాగర్ బంధు'లో భాగంగా భారత వాయుసేనకు చెందిన సీ-130జే విమానం శనివారం సుమారు 12 టన్నుల సహాయ సామగ్రితో కొలంబోలో ల్యాండ్ అయింది. మిగతా 2లో...

## కాంగ్రెస్ అధిష్టానం ఆదేశంతో సిద్దుతో డికె భేటీ

**కర్నాటకలో మళ్లీ రాజకీయ సెగ**

**ఇరువురు నేతలు బ్రేక్‌ఫాస్ట్ చర్చలు**

**2028లో గెలుపు కోసం చర్చించామని వెల్లడి**



బెంగళూరు,**నవంబర్ 29ప్రజావినికిడి:**
కర్ణాటక సీఎం కుర్చీ కోసం సమరం వేళ కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య , ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లు శనివారం బ్రేక్‌ఫాస్ట్ చేసేందుకు ఒక్కచోట కలిశారు. ఇక్కడ ఇద్దరు నేతల మధ్య సయోధ్య కుదిర్చేందుకు కాంగ్రెస్ నానా తంటాలు పడుతోంది. ఎట్టకేలకు కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య,మిగతా 2లో...

## ఎనర్జీ ఉంటేనే పెట్టుబడులు

**స్టోరేజీకి అనుగుణంగా గ్రీన్ ఎనర్జీ**

**2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**



హైదరాబాద్,,**నవంబర్ 29ప్రజావినికిడి:**
గ్రీన్ ఎనర్జీ.. దేశ, ఆయా రాష్ట్రాల అభివృద్ధికి చాలా అవసరమని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ అనే చర్చ జరుగుతుందని అన్నారు. పారిస్ లో జరిగిన మిగతా 2లో...

## తెలంగాణను కాపాడేది గులాబీ జెండా కేసీఆర్ గళమే

**మూడు తరాలను ముంచిన కాంగ్రెస్**

**తెలంగాణకు శాశ్వత శత్రువు ఆ పార్టీయే**

**ఢిల్లీ తోలుబొమ్మలు, గుజరాత్ కీలుబొమ్మలతో ప్రమాదం**

**: దీక్షా దివస్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**





హైదరాబాద్ ,**నవంబర్ 29ప్రజావినికిడి:**
తమ పార్టీ అధినేత కేసీఆర్ 2009లో చేసిన దీక్ష గురించి అడ్డగోలుగా మాట్లాడుతున్న పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ ఆనాడు ఆ ఉద్యమంలో ఎక్కడున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. మూడు తరాలను ముంచిన కాంగ్రెస్ పార్టీయే తెలంగాణకు శాశ్వత శత్రువు అని ఆయన విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహం, ప్రొఫెసర్ జయశంకర్, అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షకు వ్యతిరేకంగా ఈ ప్రాంతాన్ని బలవంతంగా ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తొలి దశ తెలంగాణ ఉద్యమాన్ని అణచివేసి, ఉద్యమకారులను కాల్చి చంపిందని వాపోయారు.మిగతాది 2లో...




## ముగిసిన మొదటి విడత నామినేషన్లు

**తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు..**

**మొదటి విడతలో 4,236 గ్రామ పంచాయతీలు, 37,440 వార్డుల్లో నామినేషన్ల స్వీకరణ**

**వచ్చే నెల 11న పోలింగ్, ఓట్ల లెక్కింపు**



## వేగంగా మామునూరు విమానాశ్రయ నిర్మాణం

**ముందుగా ఏటీఆర్ విమానాలు నడుపుతాం**

**చురుకుగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు**

**అమృత్ పథకం కింద వరంగల్ జిల్లాకు రూ.874 కోట్లు మంజూరు**

**వరంగల్ పర్యటనలో మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

హన్మకొండ,,**నవంబర్ 29ప్రజావినికిడి:**వరంగల్ విమానాశ్రయం నిర్మాణ పనులు వేగవంతం చేయాలని నిర్ణయించామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఇక్కడి నుంచి ముందుగా మిగతాది 2లో...

## ముగిసిన ఐ-బొమ్మ రవి రెండో విడత కస్టడీ



**ఐ-బొమ్మ, బప్పం పేర్లు ఎందుకు పెట్టాడో చెప్పిన ఐబొమ్మ రవి!**

**ఐ-బొమ్మ పూర్తి పేరు ఇంటర్నెట్ బొమ్మ అని వెల్లడి**

**సాంకేతిక సమస్య కారణంగా బలపం పేరునే బప్పంగా పెట్టినట్లు వెల్లడి**

హైదరాబాద్,,**నవంబర్ 29ప్రజావినికిడి:**
పైరసీ వెబ్‌సైట్లు 'ఐబొమ్మ', 'బప్పం'ల పేర్లు ఎందుకు పెట్టారనే విషయాన్ని ఐ-బొమ్మ రవి విచారణలో వెల్లడించాడు. ఐ-బొమ్మ రవిని అరెస్టు చేసిన పోలీసులు మొదట ఐదు రోజుల పాటు కస్టడీకి తీసుకుని విచారించారు. ఈ కేసులో మరిన్ని విషయాలు తెలుసుకోవడానికి అతడిని మరోసారి కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోరగా, నాంపల్లి ప్రత్యేక న్యాయస్థానం అంగీకరించింది. మిగతా 2లో...

## రేపటి నుంచి పార్లమెంట్



న్యూఢిల్లీ ,**నవంబర్ 29ప్రజావినికిడి:**
పార్లమెంటు శీతాకాల సమావేశాలు రేపటి (సోమవారం) నుంచి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 19 వరకు జరిగే ఈ సమావేశాల్లో పది బిల్లులను ఆమోదించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం జాబితా చేసింది. మొత్తం 19 రోజులు సాగే ఈ సమావేశాల్లో 15 రోజులు ఉభయసభలు భేటీ కానున్నాయి. సమావేశాలకు ముందు సంప్రదాయంగా నిర్వహించే అఖిలపక్ష సమావేశాన్ని ఆదివారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ సమావేశం జరుగనుంది. పార్లమెంటు సమావేశాలు సజావుగా జరిగేలా సహకరించాలని కేంద్రం కోరనుంది.

## దూసుకొస్తున్న దిత్వా తుపాన్

**మూడురోజుల్లో భారీనుంచి అతి భారీ వర్షాలు**

**అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన విపత్తుల నిర్వహణ సంస్థ**




అమరావతి:,**నవంబర్ 29ప్రజావినికిడి:**
దిత్వా తుఫాను ఆంధ్రప్రదేశ్ వైపునకు దూసుకుని వస్తోంది. దీంతో పలు జిల్లాలకు అలర్ట్ జారీ చేశారు. నైరుతి బంగాళాఖాతం ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో దిత్వా తుఫాను ప్రభావం కొనసాగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు.మిగతా 2లో...

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా నేవీ డే 'సర్గమ్ 2025'

**- నేవీ డే సన్నాహక కార్యక్రమాల్లో అలరించిన నేవీ బ్యాండ్**




విశాఖపట్నం,**నవంబర్ 29ప్రజావినికిడి:**
డిసెంబర్ 4వ తేదీన జరగబోయే నేవీ డే ఉత్సవాలకు ముందస్తుగా తూర్పు ప్రాంత నావికాదళ కమాండ్ విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన సర్గం 2025 - ఇండియన్ నేవల్ సింఫనిక్ ఆర్కెస్ట్రా కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రిపవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శనివారం సాయంత్రం సముద్రిక ఆడిటోరియంలో ఈ కార్యక్రమం జరిగింది. మిగతా 2లో...

## రెండు కార్లు ఢీ 5 మంది మృత్యువాత

- **కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం**
- **ఇద్దరు చిన్నారులు సహా ఐదుగురు మృతి**
- **మంత్రాలయం దర్శనం కోసం వస్తుండగా ఘటన**
- **మృతులు కర్నాటక వాసులుగా గుర్తింపు**





కర్నూలు,,**నవంబర్ 29ప్రజావినికిడి:**
కర్నూలు జిల్లా పరిధిలో శనివారం ఉదయం రెండు రోడ్డు ప్రమాదాలు సంభవించాయి. ఓ ప్రమాదంలో రెండు కార్లు ఢీకొని ఐదుగురు కర్నాకట వాసులు దుర్మరణం చెందారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని కొటేకల్ గ్రామం వద్ద ఈ ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది.మిగతా 2లో...



# రెండు కార్లు ఢీ

(మొదటి పేజీ తరువాయి)

రెండు కార్లు ఢీకొన్న ఈ ఘటనలో ఇద్దరు చిన్నారులు సహా మొత్తం ఐదుగురు మృత్యువాత పడ్డారు. మరో నలుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆదోనికి తరలించారు. కర్ణాటక నుంచి శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం దర్శనం కోసం మంత్రాలయం వెళ్తుండగా.. కోటేకల్ గ్రామ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. వీరిని కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా చిక్కహోసల్లి గ్రామానికి చెందిన.. వెంకటేశప్ప(60), ఆయన కూతురు మీనాక్షి(32), అల్లుడు సతీశ్(36), మనవళ్లు రుత్విక్, బన్నీగౌడ్‌లుగా తేల్చారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బెంగళూరు నుంచి మంత్రాలయం వెళ్తున్న కర్ణాటక బస్సు పత్తికొండ పరిధిలోని తుగ్గలి, రాతన గ్రామాల మధ్య బోల్తాపడింది. ఆ సమయంలో బస్సులో 29 మంది ప్రయాణికులు ఉన్నట్టు సమాచారం. వారిలో ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి.

# ఎనర్జీ ఉంటేనే పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

అగ్రిమెంట్ ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 50 శాతం తప్పకుండా గ్రీన్ ఎనర్జీ ఉండాలని అగ్రిమెంట్ చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంలో గుర్తు చేశారు. తెలంగాణ భవిష్యత్ విద్యుత్ అవసరాలకు ప్రణాళికలు సిద్ధం చేశామని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్‌తో తెలంగాణ ముందుకు పోతుందని భట్టి వెల్లడించారు. తెలంగాణ ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా తీర్చి దిద్దుతున్నామని, హైదరాబాద్ గ్లోబల్ హబ్ కాబోతోందని భట్టి తెలిపారు. 2047 వరకు మూడు ట్రిలియన్‌ల ఎకానమీకి చేరుకోవాలనేది లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. అందుకు కావలసిన పెట్టుబడులకు అవసరమైనది విద్యుత్ అన్నారు. అనుకున్న లక్ష్యం చేరుకోవడానికి ప్లానింగ్ చేస్తున్నాం.. పవర్ డిమాండ్ రాష్ట్రంలో పదేళ్లుగా పెరుగుతుందని తెలిపారు. తాజాగా ప్రజా భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.. 2014 నుంచి విద్యుత్తు 14.2 డిమాండ్ గ్రోత్ ఉందన్నారు.. 2020- 2021 నుంచి 5.44 గ్రోత్, 2024- 25లో 9.8 శాతం గ్రోత్ కనిపించిందని వెల్లడించారు. 2025 నుంచి 34, 35 వరకు తెలంగాణలో 6.4 గ్రోత్ ఉండే అవకాశం ఉందని స్పష్టం చేశారు. మూసి ప్రక్షాళన.. ఫ్యూచర్ సిటీ.. పెట్టుబడుల ఒప్పందం.. పరిశ్రమలు.. డేటా సెంటర్లతో హైదరాబాద్ గ్లోబల్ హబ్‌గా మారబోతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. 8.50 గ్రోత్ ఉండబోతుంది.. 2047 కి లక్ష 39 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం.. తెలంగాణలో 2026 ఏప్రిల్ నాటికి 24769 మెగావాట్ల విద్యుత్ అందుబాటులో ఉంది.. వాడే విద్యుత్తులో 50 శాతం గ్రీన్ ఎనర్జీ వాడాలి.. ఎనర్జీ స్టోరేజ్ ప్లాన్ గతంలో లేదు.. పదేళ్ల క్రితం ప్లాన్ చేసుకుని ఉంటే బాగుండేది.. అవసరాలకు అనుగుణంగా ఎనర్జీ స్టోరేజ్ ప్లానింగ్ లేదు.. గ్రీన్ పవర్ ఎనర్జీ స్టోరేజ్‌కి తెలంగాణ అనుకూలం.. పదేళ్లుగా ఇలాంటి ప్రయత్నాలు చేయలేదు.. కానీ ఏపీ మొదలుపెట్టింది.. తెలంగాణలో మాత్రం ఆ ప్రయత్నమే లేదు.. థర్మల్ పవర్ కంటే.. గ్రీన్ ఎనర్జీ వస్తుంది.. కానీ తెలంగాణ అందుకోలేక పోయింది. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత.. డిలైట్ లాంటి వాళ్ళను నివేదిక ఇవ్వండి అని అడిగాం.. ఒక్కరోజు బ్లాక్ ఔట్ అయితే 1500 నుండి 2000 కోట్లు నష్టపోతం.. అని వెల్లడించారు.

# దూసుకొస్తున్న దిత్వా తుపాన్

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతానికి ఇది కారైకాల్‌కి 150 కిలోమీటర్లు, పుదుచ్చేరికి 280 కిలోమీటర్లు, చెన్నైకి 350 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతం అయిందని వెల్లడించారు. గడిచిన 6 గంటల్లో 8 కిలోమీటర్ల వేగంతో తుఫాను కదులుతుందని వివరించారు. ఉత్తర వాయవ్య దిశగా కదులుతున్న తుఫాను చెన్నైకి అతి సమీపానికి వస్తుందని వివరించారు. ఈరోజు రాత్రికి తుపాను 60కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుందని చెప్పుకొచ్చారు. తీరానికి సమాంతరంగా ప్రయాణిస్తూ ఆయా ప్రాంతాలపై ప్రభావం చూపుతుందని అన్నారు. మూడు రోజుల్లో ఏపీలో కొన్నిచోట్ల భారీ, మరికొన్ని చోట్ల అతి భారీ, ఇంకొన్ని చోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. రెండు రోజుల వరకు తుఫాను తీరం దాటే పరిస్థితి లేదని అన్నారు. తీరం దాటకుండానే తుఫాను క్రమంగా బలహీనపడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. ఆదివారం తెల్లవారుజామునకు తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తాంధ్ర తీరాలకు చేరుకునే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. తుఫాను ప్రభావంతో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. తుఫాను ప్రభావం దృష్ట్యా మత్స్యకారులు వేటకు వెళ్లరాదని సూచించారు. ఇప్పటికే వేటకు వెళ్లిన మత్స్యకారులు తిరిగి రావాలని కోరారు. మూడు రోజులపాటు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లొద్దని సూచించారు.

# 'ఆపరేషన్ సాగర్ బంధు'..

(మొదటి పేజీ తరువాయి)

ఈ విషయాన్ని భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఎక్స్ (ట్విట్టర్) ద్వారా వెల్లడించారు. "ఆపరేషన్ సాగర్ బంధు కొనసాగుతోంది. టెంట్లు, టార్పాలిన్లు, దుప్పట్లు, పరిశుభ్రత కిట్లు, తినడానికి సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాలతో కూడిన 12 టన్నుల సామగ్రి కొలంబో చేరింది" అని ఆయన తెలిపారు.నిన్న కూడా భారత నౌకాదళానికి చెందిన ఐఎన్ఎస్ విక్రాంత్, ఐఎన్ఎస్ ఉదయగిరి నౌకల ద్వారా శ్రీలంకకు అత్యవసర సహాయాన్ని అందించారు. ఈ నౌకల ద్వారా 4.5 టన్నుల పొడి రేషన్, 2 టన్నుల తాజా రేషన్‌తో పాటు ఇతర నిత్యావసరాలను బాధితులకు పంపిణీ చేసినట్లు కొలంబోలోని భారత హైకమిషన్ పేర్కొంది.దిత్వా తుపాన్ వల్ల ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతాపం ప్రకటించారు. "మా సమీప సముద్ర పొరుగు దేశానికి సంఘీభావంగా అత్యవసర సహాయ సామగ్రిని పంపాము. అవసరమైతే మరింత సాయం అందించడానికి సిద్ధంగా ఉన్నాం. 'నైబర్‌హుడ్ ఫస్ట్' పాలసీకి కట్టుబడి కష్టకాలంలో శ్రీలంకకు అండగా నిలుస్తాం" అని ఆయన స్పష్టం చేశారు

# ముగిసిన ఐ-బొమ్మ రవి రెండో విడత కస్టడీ

(మొదటి పేజీ తరువాయి)

అతడి రెండో విడత కస్టడీముగిసింది.పోలీసుల విచారణలో అతడు పలు ఆసక్తికర విషయాలను వెల్లడించాడు. ఐ-బొమ్మ పూర్తి పేరు ఇంటర్నెట్ బొమ్మ అని తెలిపాడు. విశాఖలో సినిమాను బొమ్మ అని పిలిచేవారని అందుకే ఆ పేరు పెట్టినట్లు చెప్పాడు. మరో పైరసీ వెబ్‌సైట్‌కు బలపం అని పేరు పెట్టాలనుకున్నప్పటికీ, డొమైన్‌లో సాంకేతిక సమస్య కారణంగా 'ఎల్' అక్షరాన్ని తొలగించి 'బప్పం'గా మార్చినట్లు వెల్లడించాడు.ఐ-బొమ్మ రవి రెండో విడత కస్టడీ ఈరోజుతో ముగిసింది. ఇందులో భాగంగా పోలీసులు అతడిని మూడు రోజుల పాటు ప్రశ్నించి, కీలక విషయాలను రాబట్టారు. పైరసీకి సంబంధించిన అడ్వాన్స్‌డ్ సాంకేతికత గురించి పోలీసులకు రవి వివరించాడు. తాను అప్‌లోడ్ చేసిన సినిమాలు టెలిగ్రామ్ నుండి తీసుకున్నవేనని చెప్పాడు. కస్టడీ ముగియడంతో పోలీసులు అతడిని కోర్టులో హాజరుపరిచారు.

# కాంగ్రెస్ అధిష్టానం ఆదేశంతో సిద్దుతో డికె భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య శనివారం ఉదయం బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ జరిగింది. దీనికి సంబంధించి డీకే శివకుమార్ ఎక్స్‌లో పోస్ట్ కూడా చేశారు. ఉదయం బెంగళూరులోని కావేరి నివాసంలో అల్పాహార సమావేశం కోసం ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కలిశానని డీకే చెప్పారు. కర్ణాటక ప్రాధాన్యతలు, ముందుకు సాగాల్సిన మార్గాలపై ఫలప్రదమైన చర్చ జరిగిందని వెల్లడించారు.అయితే, డీకే శివకుమార్ తన ఎక్స్ సందేశంలో తెలుపనప్పటికీ సీఎం సిద్ధరామయ్యతో టీపార్టీ మీటింగ్ ముఖ్యంగా రొటేషనల్ సీఎం ఒప్పందంపై చర్చించుకునేందుకే నన్నది అందరికీ తెలిసిన విషయమే. కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకే ఇరువురు నేతలు టీపార్టీ మీటింగ్ పేరిట కలుసుకుని మాట్లాడుకున్నట్టు సమాచారం. ఇలా ఉండగా, 2023లో కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత, ఎవరు రాష్ట్రానికి సీఎం కావాలన్న ప్రశ్న ఉదయించింది. అయితే, అధిష్టానం సూచన మేరకు ఇరువురు నేతలు రొటేషనల్ ఒప్పందం ప్రకారం ముఖ్యమంత్రిగా వ్యవహరించలన్న ఒప్పందం జరిగింది. దీంతో సిద్దారామయ్య సిఎంగా, శివకుమార్ డిప్యూటీగా నియమితులయ్యారు. ఇప్పుడు, ఆయా కాలం పూర్తయ్యే సమయంలో, ఈ ఒప్పందం మళ్లీ తెరమీదకి వచ్చింది. ప్రజల ఎన్నికల తీర్పు ప్రకారం 2028 వరకు పూర్తి కాలంపాటు సీఎంగా వ్యవహరిస్తానని సీఎం సిద్ధరామయ్య పలు సందర్భాల్లో వ్యాఖ్యనించారు. అయితే, అదే సమయంలో పార్టీ హై కమాండ్
నిర్ణయానికి కట్టుబడి ఉంటానని చెప్పుకొస్తున్నారు. దీంతో ఈ ఇప్పుడు ఈ అంశం మీద అందరి దృష్టీ పడింది. మరోవైపు, ఢిల్లీలో సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీలతో స్ట్రాటజీ గ్రూప్ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి ఇరువురు నేతలు హాజరయ్యే అవకాశం ఉంది. ఈ సమావేశంలో పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయం కర్నాటక రాజకీయాల్ని కొత్త మలుపు తిప్పవచ్చు. దీంతో వీరి
భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. కెసి వేణుగోపాలు ఆదేశంతో తాము ఇద్దరం భేటీ అయ్యామని డిప్యూటి సిఎం డికె శివకుమార్ చెప్పారు. తాము 2028 ఎన్నికల గురించి చర్చించామని సిఎం సిద్దరమాయ్య అన్నారు. ఈ భేటీ అనంతరం సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ మధ్య గతంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని.. ఇకముందు కూడా ఉండబోవని స్పష్టంచేశారు. కేసీ వేణుగోపాల్ సూచనల మేరకు తాము బ్రేక్‌ఫాస్ట్ భేటీలో పాల్గొన్నామని.. కానీ ఏ విషయం పైనా చర్చించలేదని తెలిపారు. నెల రోజుల ముందు నుంచి అందరిలో ఉన్న గందరగోళానికి తెరదించేందుకే ఈ బ్రేక్‌ఫాస్ట్ భేటీ జరిగిందన్నారు. భాజపా-జేడీఎస్ తమపై అసత్య ప్రచారాలు చేస్తోందని సిద్ధరామయ్య దుయ్యబట్టారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తాను, డీకే ఉమ్మడిగా ఎదుర్కొంటామని అన్నారు. ప్రస్తుతం తమ పార్టీ 2028 ఎన్నికలు, స్థానిక ఎన్నికల పైనే ప్రధానంగా దృష్టిసారించినట్లు తెలిపారు. 2028లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు. కర్ణాటక ప్రజల మద్దతుతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. వారికిచ్చిన వాగ్దానం ప్రకారం తాను సిద్ధరామయ్యతో కలిసి పని చేస్తానని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పేర్కొన్నారు. తాము పార్టీకి విశ్వాసపాత్రులైన సైనికుల్లా పని చేస్తున్నామని.. హైకమాండ్ ఏం చెప్పినా.. దానిని అందరం అనుసరిస్తామని స్పష్టంచేశారు. ప్రస్తుతం పార్టీ పలు సమస్యలు ఎదుర్కొం టోందని.. 2028లో రానున్న కర్ణాటక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు వెళు ్తన్నామన్నారు. నాయకత్వం విషయంలోనూ హైకమాండ్ నిర్ణయమే ్గ÷నైల్ అని పేర్కొన్నారు. సీఎం సిద్ధరామయ్యతో జరిగిన భేటీలో రాబోయే అసెంబ్లీ సమావేశం సహా పలు విషయాలపై చర్చలు జరిపినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి మార్పు గురించి ఊహాగానాలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. రెండున్నరేళ్ల తర్వాత ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు సీఎం బాధ్యతలు అప్పగించేలా అప్పట్లో ఓ ఒప్పందం కుదిరిందని ప్రచారం జరుగుతోంది. పార్టీ దీనిని పదే పదే ఖండిస్తున్నా.. ఈ అంశం రాజకీయ చర్చకు కేంద్రంగా మారింది. ఈ నేపథ్యంలోనే పార్టీ హైకమాండ్ సూచనల మేరకు సిద్ధూ, డీకే నేడు ఒక్కచోట సమావేశమయ్యారు.

# ముగిసిన మొదటి విడత నామినేషన్లు

**తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు..**
**మొదటి విడతలో 4,236 గ్రామ పంచాయతీలు,**
**37,440 వార్డుల్లో నామినేషన్ల స్వీకరణ**
**వచ్చే నెల 11న పోలింగ్, ఓట్ల లెక్కింపు**

హైదరాబాద్,,**నవంబర్ 29ప్రజావినికిడి:**
తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల మొదటి దశకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ గడువు ఈరోజు సాయంత్రంతో ముగిసింది. మొదటి విడతలో 4,236 గ్రామ పంచాయతీలకు, 37,440 వార్డులకు నామినేషన్లు స్వీకరించారు. ఆదివారం నామినేషన్ల పరిశీలన ఉంటుందని, అదే రోజు చెల్లుబాటు అయిన నామినేషన్ల వివరాలు వెల్లడిస్తారని అధికారులు తెలిపారు. సోమవారం అప్పీలు స్వీకరణ, డిసెంబర్ 2న అప్పీళ్ల పరిష్కారం ఉంటుందని పేర్కొన్నారు.
డిసెంబర్ 3న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలను వెల్లడిస్తారు. వచ్చే నెల 11న పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఉపసర్పంచ్ ఎన్నిక జరుగుతాయని అధికారులు తెలిపారు. రేపటి నుండి డిసెంబర్ 2 వరకు రెండవ విడత ఎన్నికల నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండవ విడతలో 193 మండలాల్లోని 4,333 పంచాయతీలకు, 38,350 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి.
ఇదిలా ఉండగా, వికారాబాద్ తాండూరు మండలంలో సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్లు దాఖలు చేసే ప్రక్రియ రాత్రి 7 గంటలు దాటినా కొనసాగింది. పదుల సంఖ్యలో అభ్యర్థులు ఉండటంతో రాత్రి 9 గంటల వరకు ప్రక్రియ కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. సాయంత్రం 5 గంటలకు నామినేషన్ల గడువు ముగిసింది. ఆ సమయానికి క్యూలో ఉన్న అభ్యర్థులకు టోకెన్లు జారీ చేసి నామినేషన్ పత్రాల దాఖలుకు అనుమతిస్తున్నారు.

# తెలంగాణను కాపాడేది గులాబీ జెండా కేసీఆర్ గళమే

(మొదటి పేజీ తరువాయి)

.

ఆ తర్వాత గెలిచిన తెలంగాణ ప్రజా సమితి 11 మంది ఎంపీలను కాంగ్రెస్‌లో కలుపుకుని తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను చంపేందుకు ప్రయత్నించిందని విమర్శించారు. అనంతరం మలి దశ ఉద్యమంలోనూ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నీరుగార్చేందుకు కాంగ్రెస్ ప్రయత్నించిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఎజెండాగా 2004లో బీఆర్ఎస్ (నాడు టీఆర్ఎస్) నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను ఫిరాయింపులకు ప్రోత్సహించిందని చెప్పారు. ప్రజల ఆకాంక్షలను గుర్తించకుండా నాడు రాష్ట్రంలో, కేంద్రంలో ఉన్న ఆ పార్టీ నిర్లక్ష్యం చేస్తుండటంతో విశ్వాసానికి విశ్వరూపం, మొండి, జగమొండి అయిన కేసీఆర్ 2009 నవంబర్ 29న ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారని తెలిపారు. దీంతో ఆ ఏడాది డిసెంబర్ 9న నాటి కేంద్ర హోంశాఖ మంత్రి చిదంబరం పార్లమెంటులో తెలంగాణ రాష్ట్ర ప్రక్రియపై ప్రకటన చేశారని వివరించారు.
కేసీఆర్ దొంగదీక్ష చేశారంటూ ఏనాడు తెలంగాణ ఉద్యమంలో లేని టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ విమర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ చేసింది దొంగ దీక్షే అయితే నాడు ఆ దీక్షను విరమించాలంటూ పార్లమెంటు సాక్షిగా కాంగ్రెస్ ప్రభుత్వంలోని హోం మంత్రి చిదంబరం ఎందుకు విజ్ఞప్తి చేశారని ఆయన ప్రశ్నించారు. తొలి దశ ఉద్యమంలో తొలి శతృవుగా మారిన కాంగ్రెస్ తెలంగాణకు శాశ్వత శతృవుగా ఉన్నదని చెప్పారు. ఢిల్లీ తోలుబొమ్మలు, గుజరాత్ కీలుబొమ్మలు, ఢిల్లీకి కప్పం కడుతూ సామంతులుగా ఉన్న వారితో ఎప్పటికైనా రాష్ట్రానికి ప్రమాదమని కాంగ్రెస్, బీజేపీలను ఉద్దేశించి ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణను కాపాడేది గులాబీ జెండా, కేసీఆర్ గళమే అని స్పష్టం చేశారు. యువతరం ఏడుతరాల చరిత్ర తెలుసుకోవాలనీ, లేకపోతే విలన్లే హీరోలుగా తప్పుదోవ పట్టిస్తారని తెలిపారు.
సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించి, మళ్లీ పోటీ చేయించాలని కేటీఆర్ సవాల్ విసిరారు. ఫిరాయింపులను ప్రోత్సహించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని దుయ్యబట్టారు. ఉద్యమంలో పట్టువిడుపులతో ముందుకు సాగిన కేసీఆర్ చాణక్యం వల్లనే తెలంగాణ ఏర్పాటు సాధ్యమైందని, ఇందులో భాగంగా ఎన్నో పదవీ త్యాగాలు, ఎన్నో రాజీనామాలు ఉన్నాయని గుర్తుచేశారు. తెలంగాణ సోయి లేని పార్టీలతో ఏనాటికైనా ప్రమాదమే అని హెచ్చరించారు. బీఆర్ఎస్ ఫీనిక్స్ పక్షిలా మళ్లీ తిరిగి లేస్తుందని అన్నారు.

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా నేవీ డే 'సర్గమ్ 2025'

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమానికి విచ్చేసిన పవన్ కళ్యాణ్ కి విశాఖపట్నం విమానాశ్రయంలో నేవల్ ఆఫీసర్లు రజనీష్ శర్మ, కిషోర్, శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, వంశీ కృష్ణ యాదవ్, సుందరపు విజయ్ కుమార్, పంచకర్ల రమేష్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికారు. అక్కడి నుంచి నేరుగా ఈస్టర్న్ నావల్ కమాండ్ లోని శౌర్య అతిథి గృహం చేరుకున్నారు. ఉప ముఖ్యమంత్రివర్యులతో విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి సమావేశమయ్యారు. అనంతరం పవన్ కళ్యాణ్ సముద్రిక చేరుకున్నారు. చీఫ్ అడ్మిరల్ సంజయ్ భల్లా, ఆయన సతీమణి ప్రియా భల్లా స్వాగతం పలికారు. అలరించిన నేవీ బ్యాండ్‌సర్గం 2025లో భాగంగా తూర్పు ప్రాంత నావికాదళ సింఫనీక్ బ్యాండ్ లయబద్ధంగా చేసిన సంగీత విన్యాసాలు ఆకట్టుకున్నాయి. మ్యూజిక్ కంపోజర్, ఈస్ట్రన్ నావెల్ కమాండ్ బ్యాండ్ డైరెక్టర్ సతీష్



ఛాంపియన్, ఈస్ట్రన్ నావెల్ బ్యాండ్ డిప్యూటీ డైరెక్టర్ ప్రదీప్ కుమార్ లు లయబద్ధంగా సంగీతానికి దర్శకత్వం వహించగా, దేశభక్తి గీతాలు, హిందీ పాటలతో పాటు ఎన్విరాన్మెంట్ సంబంధిత అంశాలపై కూడా ఈస్ట్రన్ నేవీ బ్యాండ్ చేసిన సంగీతం అందరిని ఆకట్టుకుంది. సుమారు గంటకు పైగా చేసిన ఈ సంగీత విన్యాసాలు అందరిని సమ్మోహితం చేశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా లయన్ కింగ్ మ్యూజిక్ మెమొంటోను శరత్ కుమార్ సింగ్ బాబుకి అందజేశారు. తూర్పు ప్రాంత నావికాదళ



కమాండ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా చేతుల మీదుగా ముఖ్యఅతిథి పవన్ కళ్యాణ్ టోకెన్ ఆఫ్ రెమెంబెన్స్

# వేగంగా మామునూరు విమానాశ్రయ నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

ఏటీఆర్ విమానాలు నడపాలని భావిస్తున్నట్లు తెలిపారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి శనివారం వరంగల్‌లో పర్యటించారు. పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఆ తర్వాత పౌరుల స్పందన బట్టి మరిన్ని సర్వీసులు నడుపుతాం అన్నారు.. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు కూడా వేగంగా సాగుతున్నాయి. అమృత్ పథకం కింద వరంగల్ జిల్లాకు రూ.874 కోట్లు మంజూరయ్యాయి. కాజీపేట రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని చెప్పామని అన్నారు. హృదయ్ పథకం కింద పురాతన ఆలయాల పునరుద్ధరణకు కేంద్రం నిధులు ఇచ్చింది. రామప్ప ఆలయం అభివృద్ధి కోసం కేంద్రం రూ.146 కోట్లు ఖర్చు చేస్తోందని కిషన్‌రెడ్డి వివరించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్‌కి చిత్తశుద్ధి లేదని కిషన్‌రెడ్డి విమర్శలు చేశారు. బీసీలకు కాంగ్రెస్ అన్యాయం చేసిందని



ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్‌దే పూర్తి బాధ్యత అని.. ఈ విషయంలో ఆ పార్టీది కపటనాటకమని ఎద్దేవా చేశారు. బీజేపీకి ప్రధాన శత్రువు కాంగ్రెస్ మాత్రమే అని స్పష్టం చేశారు. రిజర్వేషన్లపై బీఆర్ఎస్‌కు మాట్లాడే నైతికత లేదని ఆక్షేపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు బీసీలకే కేటాయిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఫిరాయింపులను ప్రోత్సహించాయని మండిపడ్డారు. బీసీలకు ఇచ్చే సీట్లలో ముస్లింలు పోటీచేసే అవకాశం ఉందని.. ఇది బీసీలకు అన్యాయం చేసినట్లు కాదా...? అని ప్రశ్నించారు. మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుందని స్పష్టం చేశారు కిషన్‌రెడ్డి.
మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు సంబంధించిన భూసేకరణ చివరి దశలో ఉందని చెప్పుకొచ్చారు. ఎయిర్‌పోర్ట్ విషయంపై కొంతమంది రైతులు కోర్టుకెళ్లారని.. తాము చట్టపరంగా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. ఈ విషయంపై ఎయిర్‌లైన్స్ కంపెనీలతో తాము మాట్లాడుతున్నామని వివరించారు. ఎయిర్‌పోర్ట్‌లు కట్టడమే కేంద్రం బాధ్యత అని.. విమానాలు నడిపేది ప్రైవేటు కంపెనీలేనని తెలిపారు. హైదరాబాద్ నుంచి పరిశ్రమలు పోతే మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడతారని.. ఈ విషయంపై తాము పోరాడుతున్నామని చెప్పుకొచ్చారు. పరిశ్రమలపై సీఎం రేవంత్‌రెడ్డి ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
ఆదివారం 30 నవంబర్ 2025

# ఘనంగా సరస్వతీ విద్యానికేతన్ 40వ వార్షికోత్సవ వేడుకలు



**ప్రజావినికిడి,(అంబర్ పేట్):** అంబర్ పేట్ డివిజన్ న్యూ పటేల్ నగర్ లో గల సరస్వతీ విద్యానికేతన్ విద్యాసంస్థలు 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సరస్వతి విద్యానికేతన్ ప్రిన్సిపల్,అంబర్ పెట్ మండల్ ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రవీంద్ర భారతిలో అంగరంగ వైభవంగా 40వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంబర్ పెట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్,అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు మాట్లాడుతూ, సమాజంలో విద్యతో పాటు విజ్ఞానం సామాజిక బాధ్యత ఎంతో అవసరమని అన్నారు.సరస్వతి విద్యా నికేతన్ విద్యా సంస్థల విద్యార్థులకు విద్యతో పాటు అనేక రంగాల్లో విద్యార్థులను ఉన్నత స్థాయి అధికారులుగా, నిష్ణాతులుగా తీర్చిదిద్దిన ఘనత ప్రిన్సిపల్ రాజశేఖర్ రెడ్డిదని కొనియాడారు. అనంతరం కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, సరస్వతి విద్యానికేతన్ విద్యాసంస్థలో విద్యతో పాటు క్రీడారంగంలో కళా నైపుణ్యాన్ని వెలికి తీయడం ఎంతో అభినందనీయం అన్నారు.సామాజిక బాధ్యతగా ప్రిన్సిపల్ రాజశేఖర్ రెడ్డి ఒక కుటుంబంలో ముగ్గురు ఆడపిల్లలు ఉన్నవారికి ఒకరికి ఉచితంగా విద్యని అందించడం ఎంతో అభినందనీయమని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పలు విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంబర్ పెట్ డివిజన్ అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్, ధరం,శ్రీనివాస్ గుప్తా, సంతోష్ చారి,వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఏర్పాటు బిజెపి తోనే సాధ్యమైంది.

## బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలు తెలంగాణ ద్రోహులు.. -బిజెపి రాష్ట్ర నాయకురాలు రాజేశ్వరి..

**ప్రజావినికిడి,(మెట్టుగూడ):** కేసీఆర్ ద్వారానే తెలంగాణ వచ్చిందని బిఆర్ఎస్ పార్టీ సోనియాగాంధీ వల్లనే తెలంగాణ వచ్చిందని కాంగ్రెస్ పార్టీలు వ్యాఖ్యానించడం హాస్యాస్పదంగా ఉందని బిజెపి ద్వారానే తెలంగాణ ఏర్పాటు సాధ్యమైందని బిజెపి రజక సెల్ రాష్ట్ర కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,దీక్ష దివస్ పేరిట కెసిఆర్ దొంగ దీక్ష చేసి బాత్రూంలో ఇడ్లీలు తిన్నారని ఆ సమయంలో కేటీఆర్ కవిత తెలంగాణ ఏర్పాటు కంటే మా నాన్న ఆరోగ్యం ముఖ్యమని డాక్టర్ల సలహా మేరకు దీక్ష విరమింప చేస్తే తెలంగాణ మలి విడత తొలి అమరుడు శ్రీకాంత్ చారి నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకోవడం వల్లనే విద్యార్థులు యువకులు తెలంగాణ ఉద్యమాన్ని భుజాన వేసుకుని ఉద్యమానికి ఊపిరి పోశారని అన్నారు.2009 డిసెంబర్ 9 నాడు సోనియా జన్మదినం సందర్భంగా తెలంగాణ ఏర్పాటును ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ తరువాత ఆంధ్ర పెత్తందారుల ఒత్తిడికి తలొగ్గి తెలంగాణ ఏర్పాటుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకోవడం వల్ల 1200 మంది విద్యార్థులు యువకులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలంగాణ అమరవీరుల తల్లుల గర్భశోకం కాంగ్రెస్



బీఆర్ఎస్ పార్టీలకు తగులుతుందని అన్నారు.చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు బిజెపి అనుకూలమని ఎన్నికల మేనిఫెస్టోలో బిజెపి పొందుపరిచిన విషయాన్ని కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు గుర్తుంచుకోవాలని అన్నారు.తెలంగాణ ఏర్పాటు ఆవశ్యకతను గుర్తించిన అప్పటి బిజెపి పార్లమెంటరీ ప్రతిపక్ష నేత సుష్మా స్వరాజ్ రాజ్యసభ సభ్యులు ప్రకాష్ జవదేకర్ చే ప్రైవేట్ మెంబర్ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెడితే కాంగ్రెస్ పార్టీ ఆ బిల్లును ఎందుకు తోసిపుచ్చిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 2014లో బిజెపి మద్దతు తెలుపడం వల్లనే ఉభయసభల్లో తెలంగాణ బిల్లు పాసైన విషయం రెండు పార్టీలు గుర్తెరగాలని అన్నారు.తెలంగాణ బిల్లుపై ఓటింగ్ జరిగిన సమయంలో బిఆర్ఎస్ సంఖ్యా బలం పార్లమెంటులో రెండు సీట్లు మాత్రమేనని తెలంగాణ బిల్లుపై జరిగిన ఓటింగ్ లో కెసిఆర్ గైర్హాజరైన విషయం బిఆర్ఎస్ శ్రేణులు తెలుసుకోవాలని అన్నారు. ఓటింగులో పాల్గొనక కేసిఆర్ ద్రోహం చేస్తే తెలంగాణ ఉద్యమకారులైన విద్యార్థులపై యువకులపై తుపాకీ ఎక్కుపెట్టి రేవంత్ రెడ్డిలు తెలంగాణకు ద్రోహం చేసిన వారే తెలంగాణకు ముఖ్య మంత్రులు కావడం దురదృష్టకరం అన్నారు.బంగారు తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చిన పార్టీలు మా వల్లనే తెలంగాణ ఏర్పాటు అయిందని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు.

# మధురాపురానికి "బండి" నామినేషన్

## "బండి"కి నాయకుల సహకారం -మధురాపూర్ సర్పంచ్ ఎన్నికల్లో బీసీ బిడ్డగా పినమోని శ్రీనివాస్ అరంగ్రేటం

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
ఫరూక్ నగర్ మండలం మధురాపురం రాజకీయాలే వేరు. ఎంతో రాజకీయ చైతన్యం ఉన్న ఈ గ్రామంలో సర్పంచ్ పదవి అంటే ఆశామాశి విషయం కాదు.
అందులో గ్రామంలో మెజార్టీ నాయకుల సహకారం ఉంటే తప్ప పదవీ సాధ్యం కాదు. నామినేషన్ కార్యక్రమానికి ముందే గ్రామ బడా నాయకుల సహకారంతో నామినేషన్ వేసిన కాంగ్రెస్ గ్రామ యువ నాయకుడు బండి పినమోని శ్రీనివాస్ తో గ్రామంలో చర్చనీయాంశం అయింది.బడుగు బలహీన వర్గాల బిడ్డగా బీసీ నాయకుడిగా సర్పంచ్ పదవిని వరించేందుకు గ్రామ పెద్దల సహకారంతో ముందుకు సాగుతున్న బండి శనివారం నామినేషన్ దాఖలు చేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన షాద్ నగర్ బ్లాక్ కాంగ్రెస్ ప్రసిడెంట్ బాలరాజ్ గౌడ్, ఎంఎన్ఆర్ సంస్థల అధినేత సోమిరెడ్డి నరేంధర్ రెడ్డి,మదురా పూర్ మాజీ ఎంపీటీసీ భార్గవ కుమార్ రెడ్డి, లీలా మనోహర్ రెడ్డి, పుల్లారెడ్డి,అమరెందర్ రెడ్డి,వీరెందర్




రెడ్డి, మధురాపూర్ గ్రామ సర్పంచ్ గా పినమోని శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేయడంతో గ్రామస్తుల దృష్టి శ్రీనివాస్ పై సారింది. మధురాపురం గ్రామాన్ని సరికొత్త పుంతలతో అభివృద్ధి చేయిస్తానంటున్నాడు.



# కనుల పండువగా నూతన మహిళా కమిటీ ప్రమాణ మహోత్సవం..

వీర శైవ సమాజ అభివృద్ధికి కృషి చేస్తా. - మీ నమ్మకాన్ని వమ్ము చేయను..

**నూతన అధ్యక్షురాలు పట్వారి వినీత..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** వీరశైవ సమాజం అధ్యక్షుడు బొబ్బిలి ప్రవీణ్,ప్రధాన కార్యదర్శి పట్వారి శ్రవణ్ ఆధ్వర్యంలో షాద్నగర్ వీర శైవ మహిళా సమాజ నూతన కమిటీ ప్రమాణ మహోత్సవం శనివారం వీరశైవ సమాజ భవనంలో సమాజం సభ్యులు కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులతోపాటు పదవి విరమణ చేసిన సభ్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన అధ్యక్షురాలు పట్వారి విన్న అధ్యక్షురాలు పట్వారి వినీత మాట్లాడుతూ,వీరశైవ సమాజ అభివృద్ధికి శాయా శక్తుల కృషి చేస్తానన్నారు.నాపై ఎంత నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పజెప్పిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. మాజీ కమిటీ సభ్యుల, సమాజ పెద్దల, నూతన కమిటీ సభ్యుల సలహాలు సూచనలను పాటిస్తూ సమాజ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.నూతన కమిటీ సభ్యులైన గౌరవ అధ్యక్షురాలు దేవి ప్రసనాంబిక, అధ్యక్షురాలు పట్వారి వినీత, ప్రధాన కార్యదర్శి పత్తి గిరి మాధవి,ఉప కార్యదర్శిలు కాట వనజ,కడియాల శ్రావణి,కోశాధికారులు వెన్నె అరుణవెన్నె అరుణ,పట్నం శెట్టి సంధ్య,కార్యనిర్వాణా సభ్యులు సభ్యులు బొబ్బిలి సంధ్య, అగునూరు విశాల, సహాయ కార్యవర్గ సభ్యులు ఆకుల నిర్మల,రెటి కల్ మీనా, లావణ్య,పొగాకు శైలజ,పానుగంటి రోజా,ఆకుల సరిత, మిరియానం హరిత, లక్కాకుల సంధ్య తో పాటు, మాజీ సభ్యులను సన్మానించారు.

# రైతు లేనిదే రాజ్యం లేదు..

## చిన్నారులే రైతులైన వేళ.. - షాద్ నగర్ బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ లో విద్యార్థుల రైతు బజార్..







**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
రైతు లేనిదే రాజ్యం లేదు..రైతు లేనిదే రాదు మెతుకు నీ కడకు..అంటూ విద్యార్థులే రైతులైన వేళ షాద్ నగర్ పట్టణంలోని బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ కు రైతుల కళ వచ్చింది.పాఠశాల యాజమాన్యం విద్యార్థుల చేత రైతు బజార్ ఏర్పాటు చేసి రైతుల కష్టాలను స్వయంగా తెలుసుకునే విధంగా మార్కెట్లో జరిగే వ్యాపార లావాదేవీలు కష్టనష్టాలను వారు చిన్ననాటి నుండే గుర్తించే విధంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.అంతేకాదు విద్యార్థులు
రైతుల మాదిరిగా రైతు బజార్ ఏర్పాటుచేసి అక్కడ కూరగాయలను విక్రయించారు.దీనికి బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ వేదిక అయింది.ఆంధ్ర తెలంగాణ ఉమ్మడి రాష్ట్రాలుగా ఉన్నప్పుడే 1999 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వమే ఏర్పాటు చేసినది ఈ రైతు బజారు.ఈనాడు అదే రైతు బజారు బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ విద్యార్థులు పాఠశాల ఆవరణములో ప్రిన్సిపల్ థామస్ రెడ్డి అనుమతితో డైరెక్టర్స్ ప్రభాకర్ రెడ్డి,ఆరోగ్య రెడ్డి పూర్తి సహకారముతో నిర్వహించడం జరిగింది.విద్యార్థులు ఉత్సాహంతో,రైతుల వేషధారణతో అనేక రకములైన కూరగాయలతో ఆకుకూరలతో పలు విధములైన ఫలములతో ఏర్పాటు చేయడం, కూరగాయల విలువలను తెలియ చెప్పడం, వాటి యొక్క ఉపయోగాలను వివరించడం చూపరులకు ఎంతో ఆనందాన్ని కలుగచేయడమే కాక వారి యొక్క నైపుణ్యతను గుర్తించడానికి ఉపాధ్యాయులకు, యాజమాన్యానికి మరియు తల్లిదండ్రులకు ఎంతగానో ధన్యవాదాలు తెలిపారు.విద్యార్థుల మధ్యలోని వ్యత్యాసాలను ఒకరికొకరు సరిచూసుకొని పురికొల్పుకోవడానికి ఈ రైతు బజారు వీలు కల్పించినది.ఇట్టి అవకాశాన్ని కలిగించిన బ్రిలియంట్ స్కూల్ ప్రిన్సిపల్,డైరెక్టర్స్ కు మరియు కష్టమనుకోక సహకరించిన తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.
ఇలాంటి కార్యక్రమాల చేత విద్యార్థులకు రైతు కష్టాలను తెలియపరచి వారి విలువను గుర్తించే విధంగా రైతు లేనిదే రాజ్యం లేదన్న విధంగా కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.








# రంగంపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా చెక్కల కృష్ణవేణి నరేందర్ నామినేషన్




**ప్రజావినికిడి,(షాద్ నగర్):** ఫరూక్ నగర్ మండలం రంగంపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా చెక్కల కృష్ణవేణి నరేందర్ నామినేషన్ వేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,చెక్కల కృష్ణవేణి నరేందర్ ను గెలిపిస్తే రంగంపల్లిలో అభివృద్ధి జరుగుతుందని గ్రామ ప్రజలకు తెలిపారు. తనను సర్పంచ్ గా గెలిపిస్తే రంగంపల్లి ని మండలంలోని అభివృద్ధి చెందిన గ్రామంగా తయారు చేస్తానని సర్పంచ్ అభ్యర్థి చెక్కల కృష్ణవేణి నరేందర్ తెలిపారు.

# మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా దీక్షా దివస్ కార్యక్రమం..

**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** బీఆర్ఎస్ పార్టీ వర్కంగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆద్వర్యంలోగండిమైసమ్మలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దీక్షా దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఏమ్మెల్యే మల్లారెడ్డి ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద,మాధవరం కృష్ణా రావు, బండారి లక్ష్మా రెడ్డి,మర్రి రాజశేఖర్ రెడ్డి,ఎమ్మెల్సీ నవీన్ రావు,మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి,మాజీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ మరియు జిల్లా తాజా మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు తదితరులు పాల్గొన్నారు.



## పదవి విరమణ కార్యక్రమం లో పాల్గొన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల బస్ డిపో ఉద్యోగి, సి.ఎచ్.గురునాథ్ రెడ్డి (డి.ఐ) పదవి విరమణ కార్యక్రమం లో పాల్గిని శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఈ సందర్భంగా హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ,ప్రతి ఉద్యోగికి విరమణ సహజమని గురునాథ్ రెడ్డి చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు.ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల సంజీవ రెడ్డి,తోటి ఉద్యోగస్తులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## డిసెంబర్1న ముదిరాజ్ మహాసభ తలపెట్టిన నిరసన కార్యక్రమం వాయిదా..

**పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో వాయిదా నిర్ణయాన్ని ప్రకటించిన కాసాని వీరేష్ ముదిరాజ్..**

**మండలాల వారిగా అమరుడు పోలీస్ కిష్టయ్య వర్ధంతి సభలు నిర్వహించాలని పిలుపు..**



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** డిసెంబర్ 1న బీసీ"ఏ" సాధన కోసం ఇచ్చిన పిలుపును అఖిల భారత కోలీ సమాజ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్ వాయిదా వేశారు.ఈ మేరకు ఆయన శనివారం హైదరాబాదులోని ఓ ప్రయివేట్ హోటల్లో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో ఈ వాయిదా విషయాన్ని ప్రకటించారు.పంచాయితీ ఎన్నికలను నిర్వహించాలని ప్రభుత్వం భావించడం ఎన్నికలకమిషన్ఎన్నికల తేదీనిఖరారుచేయడంతో..రాష్ట్రంలో పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి.. నిరసన కార్యక్రమాలకు అడ్డంకులు కూడాతలెత్తాయి..అందుచేత డిసెంబర్ 1న ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు హైవే దిగ్బంధం నిరసన కార్యక్రమాలను వాయిదా వేస్తున్నట్లు వీరేష్ ప్రకటించారు.ఈ సందర్భంగా వీరేష్ మాట్లాడుతూ,నేను ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్ సోదరులుఈ కార్యక్రమం నిర్వహించడానికి సన్నద్ధమయ్యారనిఅయినప్పటికీ మనలోని మన సోదరులు, బంధుమిత్రులు, ముదిరాజ్ నాయకులు ఎంతోమంది ఈ ఎన్నికల్లో పోటీ చేయాలని సంకల్పించారు.వారి విజయం మనందరి బాధ్యత.. మన సంఘటిత మద్దతు వారికి అత్యంత కీలకం.ఈ నేపథ్యంలో, వారి అభ్యర్థన, సూచన మేరకు డిసెంబర్ 1న జరగాల్సిన హైవే దిగ్బంధం అదేవిధంగా ఇతర నిరసన కార్యక్రమాలను తాత్కాలికంగా వాయిదా వేయాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.ఎన్నికలనియమావళి పూర్తయిన వెంటనే సమావేశం నిర్వహించి,భవిష్యత్తులో మనంచేపట్టబోయేకార్యక్రమాలతేదీలను,తీరుతెన్నులను,మన పోరాటం తదుపరి దశ..ఇవన్నీ సమష్టిగా చర్చించి నిర్ణయించుకుందామని పేర్కొన్నారు.

## పదవి విరమణ అనేది వయసుకు మాత్రమే

**ప్రజాసేవకు కాదు : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**




**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ 132 - జీడిమెట్ల డివిజన్ స్వాగత్ గ్రాండ్ హోటల్ నందు శనివారం నిర్వహించిన కుత్బుల్లాపూర్ సర్కిల్ టాక్స్ ఇన్స్పెక్టర్ మెండు శ్రీనివాస్ రెడ్డి పదవి విరమణ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీవిప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై మెండు శ్రీనివాస్ రెడ్డి, విజయలక్ష్మి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,సుదీర్ఘ కాలం దాదాపు 40 సంవత్సరాల పాటు వివిధ హోదాల్లో వారి సేవలను అందించి ట్యాక్స్ ఇన్స్పెక్టర్ గా పదవీ విరమణ పొందిన శ్రీనివాస్ రెడ్డి కి వయసురీత్యా మాత్రమే పదవీ విరమణ అని,ప్రజా సేవకు పదవి విరమణ ఉండదని అన్నారు. శ్రీనివాస్ రెడ్డి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్,గాజుల రామారం సర్కిళ్ల ఉప కమిషనర్లు నర్సింహ,మల్లారెడ్డి, వివిధ విభాగాల అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ లో పౌర హక్కుల దినోత్సవం నిర్వహణ..




**ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్): నవంబర్ 29,** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ 128డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవము నిర్వహించామని కాలని ప్రెసిడెంట్ ముత్యపాగ నర్సింగ్ రావ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మండల తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్,గాజులరామారం రెవెన్యూ ఇనస్పెక్టర్,జి ఎచ్ ఎం సి అధికారులు, ఎచ్.ఎం.డబ్ల్యూ.ఎస్. ఎస్.జనరల్ మేనేజర్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అధికారులు,సివిల్ సప్లైస్ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజల హక్కుల గురించి పౌర సేవల గురించి ప్రజలకు వివరించారు,ప్రజలు వివిధ సమస్యల పై అధికారులకు వినతి పత్రం ఇచ్చారు, తహసీల్దార్ అశోక్ కుమార్ ప్రజల సమస్యలపై సానుకూలంగా స్పందించి వెంటనే పరిష్కారం అయ్యేల చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ దళిత సంఘాల మాజీ అధ్యక్షుడు జేమ్స్, ప్రేమ్ కుమార్, బుచ్చయ్య,ముత్యపాగ నర్సింగ్ రావు, గోపాల్,పాండు,మేకల సత్యనారాయణ, మాజీ హెడ్ మాస్టర్ పుండరికం,మహిళ నాయకులు రాణి, తదితరులు పాల్గొన్నారు.

# పేద హృదయం మెచ్చగా.. చల్లని చలికి వెచ్చగా..

**నిరుపేదలు, అభాగ్యులకు దుప్పట్ల పంపిణీ..**

**500 మందికి రాత్రి వేళల్లో సేవ..**

**ఈడెన్ ప్లాజా - యువైసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం..**

**ప్రశంసలు అందుకుంటున్న సేవకులు..**







**ప్రజావినికిడి,(షాద్ నగర్):** ఒకవైపు ఇంటి నుంచి బయటకు వెళ్లలేనంతగా ఎముకలు కోరికే చలి.. అలాంటి చలిలో ఫుట్పాత్ ల మీద, పూరి గుడిసెల్లో జీవనం సాగించే నిరుపేద జీవులు అవుతున్నారు. బలి..అలా వనికి పోతున్న పేద హృదయాలకు ఓదార్పును కలిగించేలా చల్లని చలికి వెచ్చని దుప్పటిని దానం చేస్తూ ముందుకు సాగుతున్నారు పట్టణంలోని ఈడెన్ ప్లాజా - యువైసీ ఫౌండేషన్ నిర్వాహకులు. శుక్రవారం రాత్రి ఒకే విడతలు 500 మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేసి తమ ఔదార్యాన్ని చాటారు. ఇంకా పెద్ద ఎత్తున పంపిణీ చేస్తామని చెప్తున్నారు.గత వారం రోజులుగా తుఫాను ఇతర కారణాలవల్ల చలి విపరీతంగా ఉంది.సరైన గూడు లేని నిరుపేదలు ఈ చలిని తట్టుకోలేక పలు సందర్భాలలో ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు కూడా మనం చూస్తున్నాం. ముఖ్యంగా వయోవృద్ధులు, చిన్నారులు ఇలాంటి సంఘటనలకు బలి అవుతున్నారు. అలాంటి పరిస్థితుల్లో ఇక్కడ పేదలు ఉంటే అక్కడ వారి అవసరాన్ని గుర్తించి దుప్పట్లను అందజేశారు.షాద్ నగర్ రైల్వే స్టేషన్, ప్రభుత్వ ఆసుపత్రి,, బస్టాండ్ లో, పురవీధుల్లో తిరిగి ఎక్కడ ఉంటే అక్కడ వీటిని అందజేశారు. ఇక్కడ మాత్రమే కాకుండా హైదరాబాదులోని మెటర్నిటీ హాస్పిటల్, ఉస్మానియా హాస్పిటల్,శంషాబాద్ తదితర చోట్ల కూడా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు వివరించారు. వణిగించే చలిలో వీరు అందించే సేవ సర్వత్ర ప్రశంసలు అందుకుంటుంది. ఈడెన్ ప్లాజా ఫంక్షన్ హాల్ నిర్వాహకులు జైద్ అబ్దుల్లా,కైసర్, నుమన్,యువైసీ ఫౌండేషన్ అధ్యక్షుడు మొహమ్మద్ ఉస్మాన్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ సోహైల్, కోశాధికారి అబ్దుల్ ముతలిబ్ జామి, ఉపాధ్యక్షులు అక్రమ్, వంశీ,ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ సోహెబ్,సహాయ కార్యదర్శులు యష్, ఫెరోజ్,సల్మాన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కొత్త విత్తన చట్టం ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం

**ప్రజావినికిడి,(వాజేడు):నవంబర్ 30,**
పేరూరు రైతు వేదికలో సీడ్ డీలర్లు,స్టేక్ హోల్డర్స్,సీడ్ ప్రొడ్యూసర్స్ అలాగే రైతు సోదర్లతో కలిపి కొత్తగా ప్రవేశ పెట్టిన విత్తన చట్టం 2025 గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేసిన మండల వ్యవసాయ శాఖ ఈ చట్టం పై సలహా సూచనలు తీసుకోవడం కేంద్ర ప్రభుత్వం తెస్తున్న కొత్త విత్తన చట్టంలో మంచి మార్పులు చెయ్యవలసిన అంశాల గురించి మండల వ్యవసాయ అధికారి వజిద్ మాట్లాడుతు తగు సూచనలు చేసారు





విత్తనం పై రైతుల హక్కుకు గుర్తింపు. రైతులు విత్తనాలను పండించవచ్చు, వాడుకోవచ్చు, రైతులకు అమ్ముకోవచ్చు.ఈ అంశాలకు ఈ చట్టం వర్తించదు.అన్ని రకాల విత్తనాల రిజిస్ట్రేషన్ తప్పనిసరి.కేంద్ర ప్రభుత్వం నిర్వహించే విత్తనాల రిజిస్టర్ లో నమోదు అయిన విత్తనాలను విక్రయించాలి.విత్తనాల ప్రమాణాలను ప్రభుత్వం నిర్ణయిస్తుంది.ఆ ప్రమాణాలను పాటించిన విత్తనాలనే అమ్మాలి.విత్తనాలను ఉత్పత్తి చేసేవారు, డీలర్లు, సరఫరాదారులు, నర్సరీ నిర్వాహకులు లైసెన్స్ తీసుకోవడం తప్పనిసరి.విత్తనాల ప్యాకెట్ పై క్యూఆర్ కోడ్,ధర,నాణ్యతా ప్రమాణాలను తప్పకుండా పేర్కొనాలి.నకిలీ విత్తనాలు, నాణ్యతలేని విత్తనాలు అమ్మిన,చట్టం నిర్దేశించిన నియమాలు పాటించకున్నా పది వేల నుండి మూడు లక్షల రూపాయల జరిమానా అదేవిధంగా మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించవచ్చు. అధికారాలు అన్ని కేంద్రం చేతిలో ఉంటాయి.రాష్ట్రాల అధికారాలు పరిమితం.అత్యవసర పరిస్థితులలో తప్ప విత్తనాల ధరలను నిర్ణయించే అధికారం ప్రభుత్వాలకు లేదు. నకిలీ విత్తనాలు, నాణ్యత లేని విత్తనాల వలన రైతులకు నష్టం జరిగితే నష్టపరిహారం ఇచ్చే నియమాలు లేవు. సాంప్రదాయ విత్తనాల రక్షణ కోసం నియమాలు లేవు. విదేశాలలో ఉత్పత్తి చేసిన విత్తనాలను మన దేశంలో విక్రయించడానికి అనుమతి. విత్తనాలను సాగు చేసే రైతులకు రక్షణలు లేవు.అని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విత్తన కొత్త చట్టం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఎఈఓలు రాధిక, హరీష్,జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు..

**-ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య హెచ్చరిక..**







**ప్రజావినికిడి,(నాగోల్):**హైదరాబాద్ నగరంలోని రోడ్లపై వాహనదారులు నిర్లక్ష్యంగా నడుచుకోవడం వల్ల రోజురోజుకూ ప్రమాదాలు పెరుగుతున్నాయని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య హెచ్చరించారు.విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగల్ %ఇ% రోడ్ నందు ట్రాఫిక్ నియంత్రణ,వాహన తనిఖీల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాగోల్ పోలీస్ స్టేషన్ సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ,సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏసీపి కృష్ణయ్య మాట్లాడుతూ,వాహనదారులకు అవగాహన కల్పిస్తూ, చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎవరి పైనైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ కృష్ణయ్య తెలిపారు.
రోజు రోజు నగర రోడ్లపై వందలాది వాహనాలు తిరుగుతున్నాయి. కానీ కొంతమంది వాహనదారులు హెల్మెట్ లేకుండా, లైసెన్స్ లేకుండా, మద్యం సేవించి వాహనాలు నడపడం, సిగ్నల్స్‌ను పట్టించుకోకుండా దూసుకెళ్లడం వంటి చర్యలతో తమ ప్రాణాలకే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదం కలిగిస్తున్నారు.ఇది అసహించదగ్గ విషయం అని అన్నారు.మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా తీవ్ర నేరమని,మైనర్లకు వాహనాలను ఇచ్చి డ్రైవింగ్ చేయించడం కూడా చట్టపరమైన శిక్షార్హమని ఆయన స్పష్టం చేశారు. తల్లిదండ్రులు ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఇక సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, ప్రజలు సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. తెలియని వ్యక్తులు ఫోన్ చేసి లేదా మెసేజ్ పంపి బ్యాంకు అకౌంట్ వివరాలు,ఓటీపీలు అడుగుతారు.వారు చెప్పిన మాటలు నమ్మి సమాచారం ఇవ్వకూడదు. అలాంటి మోసాలు ఆర్థిక దోపిడీలకు దారితీస్తాయని తెలిపారు.అదే విధంగా హైదరాబాద్ నగరంలో విచ్చలవిడిగా గంజాయి క్రమ విక్రయాలు జరుగుతున్నాయని, యువతలో మాదక ద్రవ్యాల వ్యసనం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.బంగారు భవిష్యత్తు ఉన్న యువత గంజాయి బానిసలై తమ జీవితాలను చీకటిలోకి నెట్టుకుంటున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై,వారు ఎవరితో తిరుగుతున్నారు.ఏ ప్రదేశాలకు వెళ్తున్నారు అనే విషయాలను గమనించాలి అని ఆయన సూచించారు.ప్రజల సహకారం లేకుండా నేరాలను అరికట్టడం సాధ్యం కాదు.మీ ప్రాంతంలో ఎక్కడైనా గంజాయి విక్రయాలు లేదా అక్రమ కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయండి. మీ పేర్లు గోప్యంగా ఉంచి చర్యలు తీసుకుంటాం అని ఏసీపీ కృష్ణయ్య హామీ ఇచ్చారు.రోడ్లపై నిబంధనలు పాటించండి. హెల్మెట్ ధరించండి. సిగ్నల్స్ వద్ద ఆగండి.మీరే కాదు,మీ కుటుంబం కూడా మీ కోసం ఎదురు చూస్తోంది. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చు, ప్రాణాలను రక్షించవచ్చుఅని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐ మహమ్మద్ మక్బూల్ జానీ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద షాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా

## దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ నామినేషన్ దాఖలు





**ప్రజావినికిడి, (శంషాబాద్):నవంబర్ 29,** గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ సర్పంచ్ అభ్యర్థిగా గ్రామానికి చెందిన దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ తన నామినేషన్ పత్రాలను శనివారం పెద్ద షాపూర్ గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన నామినేషన్ సెంటర్లో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. వారితోపాటు వార్డు సభ్యులు తమ నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అదేవిధంగా గ్రామఅభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ మద్దతు తనకు సంపూర్ణంగా ఉందని తాను గ్రామ సర్పంచ్ గా గెలుపొందడం ఖాయమన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా గ్రామంలోనే ఉంటూ ప్రతి ఒక్కరికి సేవ చేయడం నాకర్ధవ్యంగా భావిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గాదె రాజశేఖర్,రఘువీర్ పండిత్,దేవులపల్లి నర్సింహా,శ్రీశైలం యాదవ్,యువ నాయకులు జిల్లా జగదీష్,కపిల్ దేవ్, జిల్లా విశాల్,గాదె రామ్మోహన్,కుక్కల నరసింహ,బొర్రా చంద్ర శేఖర్, ఉదయ్, శ్రీధర్ బాబు,సయ్యద్ గౌస్ పాషా,కర్రే శ్రీనివాస్, యాదయ్య,రాజు, జిల్లా శ్రీనివాస్, కిషోర్,జేమ్స్,నవీన్, ఆనంద్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# కవ్వ గూడ గ్రామ సర్పంచ్ అభ్యర్తిగా కుక్కల ఇందిరమ్మ నామినేషన్

## సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా..






**ప్రజావినికిడి, (శంషాబాద్):నవంబర్ 29,** మండల పరిధి లోని కవ్వ గూడ గ్రామానికి చెందిన కుక్కల ఇందిరమ్మ గ్రామ సర్పంచ్ అభ్యర్తిగా నామినేషన్ దాకలు చేశారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజక వర్గం శంషాబాద్ మండల పరిధి లో శనివారం గ్రామ సర్పంచ్ అభ్యర్తిగా నామినేషన్ పత్రాలను నర్కుడ గ్రామ పంచాయతీ కార్యాలయం లో నామినేషన్ పత్రాలను దాకలు చేశారు.ఈ సందర్భంగా అభ్యర్తి కుక్కల ఇందిరమ్మ, కుమారుడు కుక్కల బాలు ముదిరాజ్ మాట్లాడుతూ,గ్రామ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు.సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి పతంలో నడిపిస్తానని, పేదల కష్టాలు తీర్చడానికి ముందుకు వస్తున్నానని గ్రామస్తులను అభ్యర్థించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని,గ్రామానికి సేవచేస్తూ ఉంటానని తెలిపారు పెద్ద ఎత్తున గ్రామ ప్రజల సమక్షంలో నామినేషన్ వేయడం జరిగిందన్నారు.

# భారీ ర్యాలీతో గడ్డం శేఖర్ యాదవ్ నామినేషన్..

## ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తా..



**ప్రజావినికిడి, (శంషాబాద్):నవంబర్ 29,** ప్రజా రంజక పాలనలో అభివృద్దే ధ్యేయంగా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానని శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్భారీ జన సమూహంతో కలిసి వచ్చి నామినేషన్ దాఖలు యాదవ్ తెలిపారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని నర్కుడ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా భారీ జన సమూహంతో కలిసి వచ్చి నామినేషన్ దాఖలు చేశారు.భారీ ర్యాలీతో గ్రామస్తులతో కలిసి నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి దాఖలు చేశారు.ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన గడ్డం శేఖర్ యాదవ్ మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకెళ్తారని ఈ సందర్భంగా ఆయన అన్నారు.నర్కుడలో మాజీ ఉపసర్పంచ్ గా ఉన్న తన అనుభవం శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా అనుభవ పరిజ్ఞానం కలిగి ఉండడంతో గెలుపు పై గెలుపు ధీమా వ్యక్తం పరిచారు.ఈ కార్యక్రమంలో గడ్డం విజయలక్ష్మి శేఖర్ యాదవ్,శంషాబాద్ మండల్ మాజీ జడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్, సంపత్ యాదవ్,గడ్డం మల్లేష్ యాదవ్, మహేష్ యాదవ్, పాండు యాదవ్, మహేష్ ముదిరాజ్, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ శ్రేణులతో భారీగా తరలి వెళ్లి నామినేషన్ దాఖలు చేసిన మల్చలం లక్ష్మి.. లింగమయ్య..



**ప్రజావినికిడి,(శంషాబాద్):నవంబర్ 29,** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం చౌదర్ గూడ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మల్చలం లక్ష్మి లింగం బాణాసంచా కాల్చి భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి నామినేషన్ దాఖలు చేశారు.గ్రామంలో అనేక సేవ కార్యక్రమాలు చేశారు. గ్రామ సర్పంచిగా తనను గెలిపిస్తే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్, మునగల మహేష్, పొగాకు మల్లేష్ పొగాకు సిద్ధులు, మన్నే ప్రవీణ్, బక్క అశోక్ గ్రామస్తులు పాల్గొన్నారు.



# పుష్పాభిషేకాన్ని విజయవంతం చేయండి

## : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..



**ప్రజావినికిడి,(హైదరాబాద్):** డిసెంబర్ 6న ఎస్సీ రిజర్వేషన్ పోరాట సమితి బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన పుష్పాభిషేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం రోజు పుష్పాభిషేక కార్యక్రమ కరపత్రాన్ని విడుదల చేసిన అనంతరం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పిడమర్తి రవి ఆధ్వర్యంలో చేపట్టిన భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి రోజు 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం పైన హెలికాప్టర్ ద్వారా నిర్వహించే పుష్పాభిషేకం కార్యక్రమానికి వేలాదిమందిగా తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుందని అంబేద్కర్ ని వారి ఆలోచనలను గౌరవించే ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని అన్నారు.ఈ కార్యక్రమంలో బోమ్మర స్టాలిన్,బోరెల్లి సురేష్, అందే కృష్ణ,నక్క మహేష్,మాడుగుల శివ,సమ్మయ్య, భావాండ్లపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సమావేశాన్ని విజయవంతం చేయాలి..

## పోచంపల్లి రమణారావు..



**ప్రజావినికిడి,(హైదరాబాద్):** నేడు జరిగే బ్రాహ్మణ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని మన బ్రాహ్మణ సంఘ నాయకులందరూ వచ్చి తమ అభిప్రాయాన్ని వెలుబుచాలని భవిష్యత్తులో రాజకీయపరంగా మనకు రావలసిన వాట మనకు ఉండాలని అడగంధిఅమ్మ అయినా పెట్టదంటారు. మన హక్కులకైపోరాటం చేయాలని మీరందరూ కలిసి ముందుకు రావాలని కోరుకుంటూ..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్న బోపపొలిటికల్ కన్వీనర్ యమునాపాఠక్, ఎమ్మెల్సీ వాణిదేవి, భోపా ప్రెసిడెంట్ బి.ఆర్.వి సుశీల్ కుమార్,భోపాజనరల్ సెక్రెటరీ డాక్టర్ వింజమూరు సుధాకర్, బిఆర్ఎస్ నాయకులు దేవి ప్రసాద్ రావు, పూర్వ ఎంపీ సముద్రాల వేణుగోపాల చారి, డాక్టర్ కోట నీలిమ, రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులుచకీలం అనిల్ కుమార్, కాంగ్రెసుపార్టీరాష్ట్రఉపాధ్యక్షులుచకిలంరాజేశ్వరరావు,పీవీ నరసింహారావు మనవడు బిజెపి నాయకులు సుభాష్ , నల్లగొండ జిల్లాబిజెపినాయకురాలు నేవర్స్ నీరజ,ఇట్టి కార్యక్రమానికి కన్వీనర్ కొలనుపాక రవికుమార్,కో- కన్వీనర్ మంత్రవాదిశ్రవణ్ కుమార్ ఉద్యోగ సంఘ నాయకులు కో కన్వీనర్ నేవర్స్ అభిలాష్ అధిక సంఖ్యలో బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొనాలని ఒక పత్రిక ప్రకటనలు తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు,పత్రిక ప్రకటన విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవులపల్లి రంగారావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి అక్కిరాజు, దుర్గాప్రసాద్,రాష్ట్ర ప్రచార కార్యదర్శి గూడ జయరాం,గాదె జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సంజయ్ గాంధీ నగర్ కాలనీలో నెలకొన్న పలు సమస్యలపై ఎంపీ ఈటెల రాజేందర్ కు వినతిపత్రం.



**ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం129 సూరారం డివిజన్ పరిధి సంజయ్ గాంధీ నగర్ కాలనీలో నెలకొన్న పలు సమస్యలపై మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ కి వినతి పత్రం అందజేసిన గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి..ఇతరులు ఆయనతోపాటు పాల్గొన్నారు.

# పాపిరెడ్డి గూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన చాకలి శేషరేఖ యాదయ్య..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం లోని కేశంపేట మండలం పాపిరెడ్డిగూడ గ్రామ సర్పంచ్ గా చాకలి శేషరేఖ గెలిస్తే పాపిరెడ్డిగూడ, లో తీరొక్క అభివృద్ధి జరుగుతుందని గ్రామ ప్రజలు అభిప్రాయపడుతున్నారు.తనను సర్పంచ్ గా గెలిపిస్తే పాపిరెడ్డిగూడ ను మండలంలోని అభివృద్ధి చెందిన గ్రామంగా తయారు చేస్తానని సర్పంచ్ అభ్యర్థిచాకలి శేషిరేఖ యాదయ్య తెలిపారు నామినేషన్ లో పాల్గొన్న కేశంపేట్ మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



**ప్రజావినికిడి ,(షాద్ నగర్):**
దీక్షా దివస్ సందర్భంగా శనివారం రోజు గడ్డిఅన్నారం డివిజన్ వీ.వీ.నగర్ బస్ స్టాప్ వద్ద అలాగే హయత్ నగర్ డివిజన్ భారస పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నిర్వహించిన రక్తదాన శిబిరం,మెగా హెల్త్ క్యాంపు,పండ్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ చరిత్రలో తిరుగుబాటు జ్వాల పుట్టిన రోజు.2009 నవంబర్ 29 నాడు.కేసీఆర్ సచ్చుడో.తెలంగాణ వచ్చుడో.ఒక మాటతో మిలియన్ల హృదయాలు ఒక్కటయ్యాయి.తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం,వారి గౌరవం కోసం,వారి భవిష్యత్తు కోసం
ఉద్యమనేత కేసీఆర్ చేపట్టిన అమరణ నిరాహార దీక్ష.అదే ఈ రోజున ప్రారంభమైన ప్రజా శక్తి జ్వాల.తెలంగాణ కోసం ఆయన శ్వాస.తెలంగాణ కోసం ఆయన జీవితం.తెలంగాణ కోసం ఆయన పోరాటం.దీక్షా దివస్ మన గౌరవం,మన గర్వం అని అన్నారు.అనంతరం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు భవాని ప్రవీణ్ కుమార్,సామ తిరుమల రెడ్డి,రమేష్ ముదిరాజ్,డివిజన్ల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్,చెన్నగొని శ్రీధర్ గౌడ్,మల్లీశ్వరి రెడ్డి,భాస్కర్ సాగర్,శ్రావణ్,అంజలీ,రమణారెడ్డి,రాము,యాద శంకర్,స్కైలాబ్,ప్రదీప్,రాకేష్,పారంద రమేష్,సత్తిరెడ్డి,శ్రీకాంత్,రాధిక,లక్ష్మణ్,ఇంద్రకరణ్,విక్కీ,విజయ ,మధు,వర్షిత్,వాణి,నాగమణి,లక్ష్మీ,నగేష్,దేవరం నాయక్,శంకర్ నాయక్,రాజు నాయక్ మరియు పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## పాలమాకుల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా
# కట్టూరి కోటేశ్వర్ గౌడ్ నామినేషన్

**గ్రామ అభివృద్ధి నా లక్ష్యం.. సర్పంచ్ అభ్యర్థి కోటేశ్వర్ గౌడ్.. -14 వార్డు సభ్యులతో పాటు నామినేషన్ దాఖలు..**





**ప్రజావినికిడి,(శంషాబాద్):నవంబర్ 29,** పాలమాకుల గ్రామాన్ని పూడితరాలు అభివృద్ధి చేయడమే నా ప్రథమ లక్ష్యం అని పాల్మాకుల గ్రామ కాంగ్రెస్ మద్దతిస్తున్న అభ్యర్థి కట్టూరి కోటేశ్వర్ గౌడ్ అన్నారు.పాల్ మాకుల్ గ్రామపంచాయతీకి 14 వార్డుల అభ్యర్థులతో కలిసి కోటీశ్వర్ గౌడ్ శనివారం నాడు నామినేషన్లు దాఖలు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలోని యువత కు వివిధ కంపెనీల నుంచి సరైన శిక్షణ ఇప్పించి ఉపాధి అవకాశాలు చెబుతాను అన్నారు. గ్రామంలోని రైతులకు సహకార బ్యాంకుల నుంచి సరైన పంట రుణాలు అందేలాగా చూస్తాను అలాగే గ్రామంలో మరుగున పడిపోయిన క్రీడలను మళ్లీ యువత ఆదరించేలాగా స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తానన్నారు మహిళలు గ్రూపులు కొత్తగా ఏర్పాటు చేసుకొని ప్రభుత్వం అందించే సహకారం పూర్తిస్థాయిలో పొందే లాగా చేస్తానని చెప్పారు ఇక గ్రామంలో పిల్లలను గుర్తించి వారికి సరియైన అహగావన కల్పించి పాఠశాలకు పంపించి చదువు నేర్పిస్తానని తెలిపారు ఉపాధి అవకాశాల్లో ఇదివరకే శిక్షణ పొందిన వారిని గుర్తించి గ్రామానికి దగ్గరగా ఉన్న పరిశ్రమల్లో వారికి ఉద్యోగాలు వచ్చేటట్లు చూస్తానన్నారు. విద్యుత్ సరఫరా నిరంతరం ఉండేలాగా తగు చర్యలు తీసుకుంటానన్నారు .కాంగ్రెస్ పార్టీ పాలమాకుల సర్పంచ్ అభ్యర్థి గా కట్టూరి కోటేశ్వర్ గౌడ్ నామినేషన్ దాఖలు కార్యక్రమంలో 14 వార్డు స్థానాలకు కోడి చేస్తున్నసభ్యులతో పాటు శనివారం నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జల్పల్లి నరేందర్,మాజీ సర్పంచ్ మద్దూరి సురేష్ బాబు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ్, కుమ్మరి సత్తయ్య, మైనార్టీ ప్రెసిడెంట్ ప్రభాకర్ యాదవ్ 1000 మంది కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు.

# నామినేషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ పీఏసీఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్





**ప్రజావినికిడి,(శంషాబాద్):**రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని చౌదరిగుడ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో చౌదరిగూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నరుకూడ క్లస్టర్ లో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి కొమ్ము మనీషా గోపాల్ నామినేషన్ పత్రాలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ స్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి "మనీషా గోపాల్" మాట్లాడుతూ,గ్రామ అభివృద్ధి పట్ల అంకితభావంతో,ప్రజల ఆశీర్వాదాలను అందిపుచ్చుకుంటూ, శనివారం సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలోని అభివృద్ధి కార్యక్రమాలు,పారదర్శక పాలన,మహిళల సాధికారత,యువత శ్రేయస్సు,మౌలిక సదుపాయాల విస్తరణ, అన్ని వర్గాల అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తానని ప్రకటించారు.నామిషన్ దాఖలు సందర్భగా వారి వెంట కుటుంబ సభ్యులు,మద్దతుదారులు,గ్రామ ప్రజలు, అనుచరులు, గ్రామపెద్దలు అధిక సంఖ్యలో హాజరై మద్దతు తెలియజేశారు.ప్రజల సేవే తన ధ్యేయమని,అవకాశమిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అభ్యర్థి తెలిపారు.సామాజిక న్యాయం,అభివృద్ధి,సమాన అవకాశాలు ఈ మూడు అంశాల ప్రామాణికంగా గ్రామాన్ని ముందుకు తీసుకువెళ్తానని సంకల్పం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ పిఏసిఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్ పాల్గొనగా వారివెంట గ్రామస్తులు మల్చలం సురేష్,కొమ్ము జంగారావు,లింగం శ్రీశైలం,చాకలి రమేష్,కటికల కృష్ణ,మల్చలం శ్రీనివాస్,బక్క దర్శన్,కొమ్ము శ్రీనివాస్, మద్దతుదారులు గ్రామస్తులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# బీసీలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం..

**చింతల సురేందర్ యాదవ్ (ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు)**





**ప్రజావినికిడి,(నాగోల్):**తెలంగాణ రాష్ట్రంలో బీసీ జనాభా అధికం ఉన్నప్పటికీ,వారి రాజకీయ భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎటువంటి నిజమైన చర్యలు తీసుకోలేదని తీవ్ర విమర్శలు వ్యక్తం చేశారు రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు చింతల సురేందర్ యాదవ్2023 శాసనసభ ఎన్నికల ముందు జరిగిన కామారెడ్డి సభలో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూ,బీసీ లకు రాజకీయ,విద్యా, ఉద్యోగ రంగాల్లో 42% రిజర్వేషన్లు కల్పిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చిందని ఆయన అన్నారు. ఆ హామీని నమ్మిన బీసీలు కాంగ్రెస్‌ను విశ్వసించి అధికారంలోకి తీసుకువచ్చారని గుర్తుచేశారు.కానీ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయినా రిజర్వేషన్ పెంపుపై ఎటువంటి ముందడుగు వేయకపోవడం, వాగ్దానాలను పూర్తిగా విస్మరించడం ద్రోహానికి తక్కువకాదన్నారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలనే అంశంలో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో, న్యాయస్థానం ముందు జీవో నిలవలేదని అన్నారు.శనివారం రోజు ఎల్బీనగర్ అసెంబ్లీ పరిధిలో బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో బీసీ ధర్నా భారీ ఎత్తున నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ ఎల్బీనగర్ అసెంబ్లీ ఇంచార్జి సామ రంగారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ,బీసీ సమాజం ఎదుగుదలకు రిజర్వేషన్లు అత్యంత కీలకమని42% రిజర్వేషన్ ఉంటే వేలాది బీసీ కుటుంబాల భవిష్యత్తు మార్గం సుగమం అయ్యేదనికాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందనిరాష్ట్రాన్ని గానీ, మండలాలను గానీ యూనిట్‌గా తీసుకున్నా బీసీలకు 14% కంటే ఎక్కువ రిజర్వేషన్లు ఎందుకు రాలేదు? అనే ప్రశ్నకు ప్రభుత్వం జవాబు చెప్పాలన్నారు.దేశవ్యాప్తంగా రిజర్వేషన్ వ్యవస్థ రాజ్యాంగబద్ధమైన హక్కుగా ఉన్నప్పటికీ, తెలంగాణలో మాత్రం ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం బీసీలను విభజించి మోసం చేస్తోందని ఆయన ఆరోపించారు.బీసీ సంఘాలు జేఏసీ పేరిట గ్రామాల నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉద్యమాలు చేస్తున్నా, ప్రభుత్వం స్పందించకపోవడం ప్రజాస్వామ్యంలో అవమానకరమని వ్యాఖ్యానించారు.తదుపరి బీసీ నాయకులు ఉప్పల్, ఎల్బీనగర్ ప్రధాన రహదారిని రాస్తారోకో చేపట్టడానికి ప్రయత్నించగా పోలీసులు అదుపులోకి తీసుకుని అడ్డుకున్నారు. అయినప్పటికీ బీసీ హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని, భవిష్యత్తులో మరింత తీవ్రమైన ఆందోళనలకు సిద్ధంగా ఉన్నామని నాయకులు ప్రకటించారు.బీసీ హక్కుల కోసం బీజేపీ రాష్ట్రవ్యాప్తంగా నిరంతర పోరాటం కొనసాగిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే దీనికి తగిన గుణపాఠం చెప్తారని నాయకులు హెచ్చరించారు.ఈకార్యక్రమంలో పాల్గొన్న నాయకులుకార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షురాలు గీతా రెడ్డి,నూతి శ్రీనివాస్ రావు,సుందర్ నారాయణ,పంగా శ్యామ్,రాజేష్,మల్లేష్ గౌడ్,కవితా రెడ్డి,పద్మ రెడ్డి,గీతా రెడ్డి,వినోద్ యాదవ్,రావుల శ్రీనివాస్ గౌడ్,సంతోష్, నరేష్ యాదవ్,రాము గౌడ్,శివకుమార్, మనోజ్ కుమార్, రాఘవ చారి తదితర బీజేపీ నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.



## డిసెంబర్ ఒకటిన సమాచార భవన్
# ఎదుట జర్నలిస్టుల ధర్నా..

**విజయవంతం చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ పిలుపు..**



**ప్రజావినికిడి,(హైదరాబాద్):** దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిసెంబర్ ఒకటిన "ఛలో సమాచార భవన్" హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార శాఖ కమీషనరేట్(సమాచారభవన్) ఎదుట జర్నలిస్టుల ధర్నా నిర్వహించనున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య తెలిపారు. శనివారం ఆయన ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం,ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కో-కన్వీనర్లు వల్లాల జగన్,బండి విజయ్ కుమార్,తన్నీరు శ్రీనివాస్ తదితరులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నప్పటికీ జర్నలిస్టులకు సంబంధించిన సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కారం కాలేదని, కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదని అన్నారు.ఇక జర్నలిస్టులకు ఇస్తామన్న ఇళ్లస్థలాల ఊసే లేదని,ఆరోగ్య భీమా పథకం అటకెక్కిందని,చిన్న మధ్య తరహా పత్రికలు సంక్షోభంలో పడ్డాయని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు.జర్నలిస్టులకు గత ప్రభుత్వమే తీరని అన్యాయం చేసిందంటే... ఈ ప్రభుత్వం కూడా మరింత అన్యాయం చేస్తోందని ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యలను త్వరగా పరిష్కరిస్తామంటూ ముఖ్యమంత్రి, సమాచార శాఖ మంత్రి పలు మార్లు హామీలిటచ్చారే తప్ప ఆచరణలో పెట్టలేదని, చివరికి జర్నలిస్టుల ప్రతినిధిగా ఉన్న మీడియా అకాడమీ ఛైర్మన్ కూడా కమిటీ పేరుతో కాలయాపన చేసి చివరికి చేతులెత్తేసినట్లు తెలుస్తోందని అన్నారు. సుప్రీకోర్టు తీర్పును సాకుగా చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం లేదని,ఇది చాలా అన్యాయమని, మనసుంటే మార్గం ఉంటుందన్న ఆలోచనతో ప్రత్యామ్నాయ జీవో ద్వారా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వొచ్చని అన్నారు.జర్నలిస్టుల సమస్యలలో ప్రధానమైన ఇండ్ల స్థలాలు,అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులతో పాటు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్,కార్పొరేట్ స్కూళ్ళలో ఉచిత విధ్య,సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక సదుపాయాలు, చనిపోయిన జర్నలిస్టు కుటుంబానికి ప్రభుత్వం ఇస్తున్న లక్ష రూపాయల సహాయాన్ని రూ.10 లక్షలకు పెంచడం తదితర డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ డిమాండ్ల సాధనకై డిసెంబర్ ఒకటిన తలపెట్టిన "ఛలో సమాచారభవన్" కార్యక్రమంలో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవతం చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు.

# కెబిర్ పార్క్ వద్ద మల్టీ లెవెల్ పార్కింగ్

**నేడు ప్రారంభించనున్న జిహెచ్ఎంసి**

హైదరాబాద్,,**నవంబర్ 29ప్రజావినికిడి:**భాగ్యనగరంలో తొలిసారిగా ఆటోమేటెడ్ స్మార్ట్ రోటరీ పార్కింగ్ అందుబాటులోకి రానుంది. ఆదివారం నుంచి జూబ్లీహిల్స్‌లోని కేబీఆర్ పార్క్ వద్ద జీహెచ్ఎంసీ ప్రారంభించనుంది. ఇప్పటికే మల్టీ లెవెల్ పార్కింగ్‌కు ట్రయల్ రన్ పూర్తి చేసింది. నగరంలో ఇదే మొదటి ఆటోమేటెడ్ స్మార్ట్ రోటరీ పార్కింగ్. ఉదయం, సాయంత్రం సమయంలో వాకింగ్‌కు వచ్చేవారితో పాటు చుట్టుపక్కల్లోని స్థానికులు వాహనాలను పార్కింగ్ చేసుకునే సదుపాయం కల్పించింది. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో మల్టీలెవెల్ పార్కింగ్ వ్యవస్థను నిర్మించింది నవ నిర్మాణ్ అసోసియేట్స్. ఒకేసారి 72 కార్లు పార్కింగ్ చేసే సదుపాయం ఉంది. డిజైన్, బిల్డ్,÷నాన్స్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్ మోడల్‌లో మల్టీ లెవెల్ పార్కింగ్‌ను నిర్వహించనుంది నవ నిర్మాణ అసోసియేట్. ముందగానే పార్కింగ్ బుక్ చేసుకునేందుకుగానూ నావిగేషన్, ఇతర సర్వీసుల కోసం ఒక మొబైల్ యాప్‌ను తీసుకురానుంది.

# ఢిల్లీ పేలుడు నిందితలకు మరో పదిరోజుల జ్యుడిషియల్ కస్టడీ

న్యూఢిల్లీ,,**నవంబర్ 29ప్రజావినికిడి:** ఢిల్లీ పేలుడు కేసులో కీలక నిందితులైన డాక్టర్ ముజమ్మిల్ షకీల్ గనయి, డాక్టర్ అదీల్ అహ్మద్ రాథెర్, డాక్టర్ సహీన్ సయీద్, ముఫ్తో ఇర్ఫాన్ అహ్మద్ వాగాయ్‌లకు 10 రోజుల జ్యుడిషియల్ కస్టడీకి పాటియాలా హౌస్ కోర్టు శనివారంనాడు ఆదేశించింది. ఇంతకుముందు విధించిన 10 రోజుల కస్టడీ శనివారంతో ముగియడంతో ఈ నలుగురిని కోర్టు ముందు హాజరుపరిచారు. జమ్మూకశ్మీర్ పోలీసులు వెలుగులోకి తీసుకువచ్చిన 'వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్'కు సంబంధించి ఇంతవరకూ ఏడుగురికి పైగా అనుమానితులను అరెస్టు చేసారు. ఈ వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్‌కు నేరుగా ఢిల్లీ పేలుడుతో సంబంధం ఉందని దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. ఆత్మహుతి పేలుడుకు సంబంధించిన ఆధారాలతో వివిధ రాష్ట్రాల్లో సోదాలు జరుపుతున్నామని, దాడిలో ప్రమేయమున్న వారిని గుర్తించేందుకు ఆయా రాష్ట్రాల పోలీసుల సమన్వయంతో దర్యాప్తు సాగిస్తున్నామని ఎన్ఐఏ తెలిపింది. కాగా, డాక్టర్ ముజమ్మిల్ షకీల్ గనయి అ÷-దదెకు తీసుకున్న రెండు నివాసాలను కూడా ఢిల్లీ పోలీసులు తాజాగా గుర్తించారు. తప్పుడు సమాచారం ఇచ్చి ఆ ఇళ్లను చాలాకాలంగా గనయి వాడుకుంటున్నాడు. తాను మాజీ సర్పంచ్‌ననీ, పండ్ల వ్యాపారం చేయాలనుకుంటున్నానని ఆ ఇంటి యజమానికి గనయి చెప్పినట్టు, ఏప్రిల్ నుంచి జూలై వరకూ నెలసరి అ÷-దదెగా రూ.8,000 చొప్పున చెల్లించినట్టు గుర్తించారు.అ ప్రాంతానికి నాలుగు కిలోమీటర్ల దూరంలోనే అల్-ఫలా యూనివర్శిటీ ఉంది. అరెస్టు ముందు వరకూ అందులోనే గనయి పనిచేశాడు.

# స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ పేరుతో భారీ మోసం

**ముఠాను అరెస్ట్ చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు**



Representational Image.

హైదరాబాద్,,**నవంబర్ 29ప్రజావినికిడి:** స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ పేరుతో భారీ మోసాలకు పాల్పడుతున్న ముఠాను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. ముంబయిలో ఇద్దరిని అరెస్టు చేయగా.. వారిలో ప్రధాన నిందితుడు రవికుమార్‌తో పాటు మ్యూల్ బ్యాంక్ అకౌంట్లు సమకూరుస్తున్న శివేంద్ర అశోక్ సింగ్ ఉన్నారు. హైదరాబాద్‌కు చెందిన వ్యక్తికి ట్రేడింగ్ పేరుతో రూ.12.30 లక్షలు మోసం చేసినట్లు సమాచారం. నిందితులపై దేశవ్యాప్తంగా 12 కేసులు ఉన్నట్లు గుర్తించారు. నిందితుల విచారణలో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని పోలీసులు భావిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు వీరిని వలపన్ని పట్టుకున్నారు.

# 42 శాతం బిసి రిజర్వేషన్లు పార్టీల నిబద్ధతకు పరీక్ష

,**నవంబర్ 29ప్రజావినికిడి:**
రాజకీయాల్లో సంకల్ప బలం ముఖ్యం. తమతో పాటు బడుగుబలహీన వర్గాలను ముందుకు తీసుకుని వెళ్దామన్న ప్రయత్నం చేయాలి. ఎంతసేపు వారే పల్లకి మోయాలన్న ఫ్యూడల్ భావాలను వీడాలి. పల్లకి ఎక్కే అవకాశం వారికి కూడా కల్పించాలి. వారినీ సానబెట్టి రాటదేలేలా చేయాలి. స్థానిక ఎన్నికల్లో 42 శాతం బిసి రిజర్వేషన్ల అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. ఇదే అదనుగా కాంగ్రెసేతర పార్టీలు కాంగ్రెస్‌ను తిట్టిపోస్తూ రాజకీయంగా లబ్దిపొందాలని చూస్తున్నాయి. నిజానికి రాజకీయంగా లబ్ది పొందాలంటే ఆయా వర్గాల్లో పట్టును సాధించాలి. అందుకు పార్టీ పరంగా ఆయా వర్గాలను ముందుకు తీసుకుని వెళ్లాలి. హైకోర్టు తీర్పు తరవాత గత్యంతరం లేని పరిస్థితు ల్లో ప్రభుత్వం పాతపద్దతిలోనే స్థానిక ఎన్నికలకు సిద్దం అయ్యింది. ఇది ఆహ్వానించదగ్గ విషయం. రిజర్వేషన్లు ఉంటేనే బిసిలను, ఎస్సీ,ఎస్టీలను ఆదరించడం కాదు...లేకున్నా వారికి రాజకీయంగా ప్రవేశం కల్పించాలి. ఇప్పుడు రాజకీయ పార్టీలు అదేపనిగా పాత వ్యవహారాలను తవ్వుతూ పోకుండా తమ పార్టీ పరంగా బిసిలు, ఎస్సీలు, ఎస్టీలను రాజకీయాంగా పైకి తీసుకుని వచ్చే ప్రయత్నాలు చేయాలి. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టగానే ఎందరో ఎస్సీలు, ఎస్టీలు, బిసిలకు టిక్కెట్లు ఇచ్చి రాజకీయంగా వారికి అండగా నిలిచారు. అనామకులు ఎందరో రాజకీయంగా తెరపైకి చ్చారు. గుంటూరులో కాంగ్రెస్ దిగ్గజం ఆచార్య ఎన్‌జి రంగా లాంటి వారు అనామకుడి చేతిలో ఓటమి చెందారు. అలా ఆనాడు ఎన్టీఆర్ సృష్టించిన ప్రభంజనంలో మహామహులు ఓటమి చెందారు. కొత్త తరం రాజకీయాల్లోకి వచ్చింది. అలా రాజకీయాల్లోకి వచ్చి నిలదొక్కుకున్న వారు నిలదొక్కుకున్నారు. ఆ తరవాత అదే ఒరవడి సాగింది. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బడుగు, బలహీనవర్గాల రాజకీయ ప్రవేశాలకు నాంది పలికింది. కుల ప్రాతిపదికను మొదటి కమిషన్ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తే, కులాన్ని ఒక సూచికగా తీసుకోవాలని ఉన్నత న్యాయస్థానం మండల్ కమిషన్ తీర్పులో స్పష్టం చేసింది. 1992లో ఇందిరా సహాని కేసులో సుప్రీంకోర్టు మొత్తం రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదని ఇచ్చిన తీర్పు ఫలితంగా తమిళనాడు సహా ఎన్నో రాష్ట్రాల్లో ప్రతిష్టంభన ఏర్పడింది. చివరికి ఇందిరా సహాని కేసు కూడా పరీక్ష ఎదుర్కొనక తప్పలేదు. తమిళనాడు 69శాతం రిజర్వేషన్లు కల్పించినప్పటికీ సుప్రీంకోర్టు విధించిన పరిధి వల్ల సందిగ్ధత ఏర్పడింది. దీంతో అసెంబ్లీలో ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చి, 69శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేట్టు, సుప్రీంకోర్టు విధించిన 50శాతం పరిధి నుండి రక్షణ పొందడానికి రాజ్యాంగం 9వ షెడ్యూల్లో చేర్చేట్టుగా అప్పటి ముఖ్యమంత్రి జయలలిత పావులు కదిపారు. అయితే ఇదంతా అసెంబ్లీ, పార్లమెంట్ వ్యవహారాల్లో పోరాడాల్సిన అంశం. అప్పటి వరకు ఈ వర్గాలను దూరం చేసుకోవడం తగదు. నిజానికి ఈ వర్గాలను దగ్గరకు చేసుకునేందుకు ఇదో మహత్తర అవకాశంగా రాజకీయ పార్టీలు భావించాలి. సర్పంచ్ పదవి అన్నది ఎవరైనా రాజకీయంగా ఎదగడానికి పరమపద సోపానం లాంటిది. యువతను రాజకీయాల్లో ఆహ్వానిం చేందుకు, గ్రామాలను అభివృద్ధిలో నిలిపేందుకు ఇదో మంచి అవకాశం. అధికార కాంగ్రెస్ సహా అన్ని పార్టీలు సర్పంచ్ ఎన్నికల్లో వివిధ కులవర్గాలకు చెందిన సమర్థులైన యువతను నిలపాలి. చదువున్న వారికి



ప్రాధాన్యం ఇవ్వాలి. నిజాయితీ రాజకీయాలను ప్రోత్సహించాలి. అందుకు రిజర్వేషన్లు లేనిచోట్ల ఎస్సీ,ఎస్టీ, బిసి వర్గాలను నిలబెట్టాలి. వారంతా రాజకీయంగా ఎదగడానికి అవకాశం వస్తుంది.దీంతో రాజకీయాల్లో కొత్తనీరు రావడానికి ప్రాతిపదిక వస్తుంది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం పాత రిజర్వేషన్లతోనే పంచాయతీ ఎన్నికలను నిర్వహించక తప్పడం లేదు. మరొకవైపు శాసనసభలో చేసిన తీర్మానాలకు కట్టుబడి, 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు రక్షణ కల్పించేలా 9వ షెడ్యూల్‌ను ఆశ్రయించాలనే ఉద్యమం కొనసాగుతోంది. ఈ విషయంలో ప్రచారం వేగంగా మారుమూల ప్రాంతాల ప్రజలకు కూడా చేరింది. గ్రామాల్లో కూడా ఇప్పుడిప్పుడే యువత రాజకీయాల వైపు మొగ్గుచూపుతోంది. ఎంతకాలం వృద్ద జంబుకాలే పార్టీల్లో వేలాడకుండా కొత్తతరాన్ని ఆహ్వానించాలి. సమాజంలో అట్టడుగుస్థాయి వర్గాలను వెతికి పట్టుకుని, వారిని రాజకీయాల్లో ముందుకు తీసుకుని రావాలి. ఎంతకాలం వారిని కేవలం కార్యకర్తలుగానే ఉపయోగించకునే దౌర్భాగ్యం నుంచి బయటపడి నవతరం నాయకత్వం అవతరించే దిశగా నేడు పార్టీలు అడుగులు వేయాలి. పార్టీపరంగా వారికి అండదండలు కల్పించాలి. సవాళ్లను ఎదుర్కోవడానికి నిరంతర అవగాహన కల్పించాలి. వారిని రాజకీయాల్లో రాటుదేలేలా చేయాలి. విద్యార్థి ఉద్యమాలతో రాటుదేలిన వారిని ముందుకు దింపాలి. ఇందుకు పార్టీపరంగా సమైక్య పోరాటం అనివార్యంగా గుర్తించాలి. తెలంగాణ శాసనసభలో చేసిన ఏకగ్రీవ తీర్మాణాలకు అనుగుణంగా అన్ని రాజకీయ పార్టీలు 42శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలిపాయి. అదే స్ఫూర్తితో బీసీ సభ్యులను ఇప్పుడు గెలిపించుకోవాలి. పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ ఎన్నికకు పార్టీ గుర్తు ఉండదన్న నెపంతో వీరిని పక్కన పెట్టాలని చూస్తే అసెంబ్లీ తీర్మానాలకు విలువ ఉండదు. అందువల్ల అన్ని పార్టీలు ఈ విషయంలో తీవ్రంగా ఆలోచన చేసి, రిజర్వేషన్లు లేనిచోట్ల వివిధ వర్గాల అభ్యర్థులను నిలబెట్టి ముందుకు నడిపించాలి. రాజకీయాలలో ప్రతి ఒక్కరూ ఓటు వేసే విధంగా మనకు సమానత్వం ఉంది. కానీ సామాజిక, ఆర్థిక జీవితంలో మనకు అసమానతలు అనేకం ఉన్నాయి. ప్రధానంగా రాజకీయాల్లో పదవుల పందేరంలో ఇప్పటికీ అంగ్రవర్గాలదే పైచేయిగా ఉంటోంది. మనం ఈ వైరుధ్యాన్ని వీలైనంత త్వరగా తొలగించాలి. లేకుంటే అసమానతలు ఎదుర్కొంటున్న వారిలో ఆవేశం కట్టలు తెంచుకుంటే, అజమాయిషీ చెలాయిస్తున్న వారు అడుసులో కూరుకు పోతారు. ఎంతో కష్టపడి నిర్మించిన రాజకీయ ప్రజాస్వామ్య నిర్మాణాన్ని బలోపేతం చేయాలంటే అసమానతలు అన్నవి తొలగించుకుంటూ పోవాలి. అందుకు రిజర్వేషన్లే ప్రాతిపదిక కానవసరం లేదు. రాజకీయ సంకల్పం ఉంటే ఇది సాధ్యం అవుతుంది. ఉన్నత వర్గాల వారికి చట్టసభల్లో స్థానాలు తగ్గించి, బీసీ వర్గాలకు స్థానాలు పెంచడం వల్ల సామాజిక సామరస్యత వస్తుంది. ఇప్పుడు రిజర్వేషన్ల కోసం కొట్లాడుతున్న బీసీ నాయకులను ఎన్నికలలో గెలిపించిన చరిత్రను లిఖించినవారు అవుతారు.

# అక్స్‌ఫర్డ్ చర్చలకు రాకుండా అబద్దాల ప్రచారం

## భారత్‌పై నోరు పారేసుకున్న పాక్ ప్రతినిధులు -గట్టిగా తిప్పికొట్టిన భారత్ ప్రతినిధి

న్యూఢిల్లీ,,**నవంబర్ 29ప్రజావినికిడి:** తప్పుడు ప్రచారాలు చేయడం ద్వారా తప్పుకోవడం అలవాటు చేసుకున్న పాకిస్థాన్ మరోసారి తన వక్రబుద్ధిని చాటుకుంది. యూకేలో జరిగే ప్రముఖ చర్చలో పాల్గొనకుండా.. భారత్ అధికారులు వెనుదిరిగారంటూ తప్పుడు ప్రచారానికి తెర లేపింది. అయితే, దీన్ని భారత్ గట్టిగా తిప్పికొట్టింది. వివరాల్లోకి వెళితే.. యూకేలో ఆక్స్‌ఫర్డ్ యూనియన్‌లో గురువారం భారత్– పాక్ అధికారుల మధ్య చర్చజరగాల్సి ఉంది. ఇందులో భారత్ తరఫున మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎం.ఎం.నరవాణెళి, సుబ్రమణియన్ స్వామి, రాజస్థాన్ మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్‌లు పాల్గొనాల్సి ఉంది. పాక్ నుంచి ఆ దేశ మాజీ విదేశాంగ మంత్రి హీనా రబ్బానీ, యూకేలోని రాయబారి మొహమ్మద్ ÷సైల్, రిటైర్డ్ జనరల్ జుబైరా మహమూద్ హయత్‌లు హాజరుకానున్నారు. అయితే, ఈ చర్చలో పాల్గొనకుండా భారత్ అధికారులు చివరి నిమిషంలో వెనుదిరిగారంటూ యూకేలోని పాక్ రాయబార కార్యాలయం తప్పుడు ప్రచారానికి తెరలేపింది. 'పాక్ బృందం ఇప్పటికే లండన్‌లో సిద్ధంగా ఉంది. ఆక్స్‌ఫర్డ్



చర్చల్లో పాల్గొనాల్సి ఉంది. అయితే, ఇందులో పాల్గొనకుండా భారత్ బృందం వైదొలగాలని నిర్ణయించుకుందని యూనియన్ నిర్వాహకులు తెలిపారు. అందుకు గల కారణాలు మాత్రం తెలపలేదని ఎక్స్‌లో రాసుకొచ్చింది. అయితే పాక్ అబద్ధపు ప్రచారాన్ని భారత్‌కు చెందిన సీనియర్ న్యాయవాది సాయి దీపక్ గట్టిగా తిప్పికొట్టారు. పాక్ తన తప్పుడు ప్రచారాలను ఇంకా కొనసాగిస్తూనే ఉందని ఎద్దేవా చేశారు. సుబ్రమణియన్, నరవాణెళి కొన్ని కారణాల వల్ల చర్చకు హాజరుకాలేకపోతున్నందున, వీరికి ప్రత్యామ్నా యాలు చూపాలని యూనియన్ అధికారులు తనను కోరారని దీపక్ చెప్పారు. ఈ క్రమంలో తాను యూకేకు వెళ్లి మరో బృందంతో చర్చకు సిద్ధమయినట్లు తెలిపారు. అయితే.. చర్చకు కొన్ని గంటల ముందు యూనియన్ అధికారులు తనకు కాల్ చేసి.. పాక్ తరఫున హాజరవ్వాల్సిన బృందం యూకేకు రాలేదని వెల్లడించారన్నారు. దీంతో చర్చ ఆగిపోవడం తనకు ఆగ్రహం తెప్పించిందన్నారు. పాక్ బృందం కూడా యూకేలోనే ఉందని, భారత్‌తో చర్చల్లో పాల్గొనేందుకు భయపడి వెనుదిరిగినట్లుగా కనిపిస్తుందని విమర్శించారు. తమను ఎదుర్కోలేక పిల్లల వెనక దాక్కుందని ఎద్దేవా చేశారు. దాయాది బృందం ఇంకా ఆక్స్‌ఫర్డ్‌లోనే ఉంటే.. తమతో చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. దీపక్ పోస్టులతో పాక్ ప్రకటనలు తప్పు అని మరోసారి స్పష్టమైంది. పాక్ చర్చలో పాల్గొనాల్సి వస్తే బేలతనం బయటపడుతుందనే ఇలా చేసి ఉంటుందని అనుకుంటున్నారు.

# శుక్రమౌఢ్యమి ప్రవేశంతో శుభకార్యాలకు సెలవు

## ఫిబ్రవరి వరకు ముహూర్తాలు లేవంటున్న పండితులు

తిరుమల,,**నవంబర్ 29ప్రజావినికిడి:**
గ్రహాల గమన స్థితిని బట్టి ఇప్పుడు శృక్ర మౌఢ్యమి నడుస్తోంది. దీంతో శుభకార్యాలకు తావు లేదు. సాధరణంగా డిసెంబర్‌లో మళ్లీ మంచి ముహూర్తాలు వచ్చేవి కానీ ఈ యేడు అలాంటి అవకాశం లేదు. ఈసారి దాదాపు మూడు నెలల పాటు శుభ ముహూర్తాలు లేవని పండితులు సెలవిస్తున్నారు. ఈనెల 26న మార్గశిర మాసం శుద్ధ షష్ఠి నుంచి



ప్రారంభమైన శుక్ర మౌఢ్యమి మాఘ బహుళ అమావాస్య ఫిబ్రవరి 17 వరకూ కొనసాగనుంది. దీంతో సుమారు 84 రోజుల పాటు శుభకార్యాలకు ముహూర్తాలు లేవు. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం.. ఒక గ్రహం సూర్యుడి కిరణాలలో కనుమరుగై పోవడాన్ని మౌఢ్యమి అంటారు. దీనినే వాడుక భాషలో మూఢమి అంటే చీకటి అంటారు. శుభకార్యాలకు గురుడు ఎంత ప్రధాన కారకుడో శుక్రుడూ అంతే ప్రభావం కలవాడు. గ్రహశక్తులు బలహీనమవడంతో శుక్ర గ్రహం సూచించే ఫలితాలు అంతగా అనుకూలంగా ఉండవు. శుక్రుడు బలహీనం అయితే సంబంధాలు, వివాహ జీవితం, ఆర్థిక స్థిరత్వంలో ప్రతికూలతలు ఏర్పడతాయని జ్యోతిషులు చెబుతున్నారు. అందుకే శుక్ర మౌఢ్యం ఉన్న కాలంలో శుభకార్యాలు జరిపించడం శుభసూచకం కాదని సూచిస్తున్నారు. మార్గశిర, మాఘ, ఫాల్గుణ మాసాల్లో శుభకార్యాలు అధికంగా జరుగుతాయి. అయితే.. ఈసారి మార్గశిరంలో ఒకటి, రెండు ముహూర్తాలే ఉండగా.. పుష్యం శూన్య మాసం అవుతుంది. ఇక మాఘంలోనూ ఒక్క మూహూర్తం లేకపోవడం గమనార్హం. గృహ ప్రవేశాలకు అనుకూలమైన రథ సప్తమి, సరస్వతి జన్మదినమైన వసంత పంచమి మహామాఘ్‌గా కీర్తించబడే మాఘ పౌర్ణమి వంటి తిథులూ ఈసారి మూఢంలోనే కలిసిపోయాయి. ఈ నెల 26 నుంచి 2026 ఫిబ్రవరి 17 వరకు దాదాపు మూడు నెలల పాటు శుభకార్యాలకు మంచిరోజులు లేవని తిరుమల పండితులు చెబుతున్నారు. శుక్రమౌఢ్యం వల్ల ఒక్క శుభముహూర్తం కూడా లేదని అన్నారు. శుభకార్యాలతో పాటు గృహ ప్రవేశాలు, విగ్రహ ప్రతిష్ఠాపనలూ వంటివీ నిర్వహించడానికి అవకాశం లేదని సూచించారు. దీంతో దీనికి సంబంధించిన వ్యాపారాలపైనా ప్రభావం పడనుంది.

# సిపిఎం కార్యకర్త హత్యలో కీలక పరిణామం

## నిందితుడిని పట్టుకునే క్రమంలో పోలీసుల కాల్పులు

## నిందితుడితో పాటు హెడ్ కానిస్టేబుల్‌కు గాయాలు

## గంజాయి మాఫియా నడపుతున్న మహిళే సూత్రధారిగా గుర్తింపు

నెల్లూరు,,**నవంబర్ 29ప్రజావినికిడి:**
నెల్లూరులో సంచలనం రేపిన పెంచలయ్య హత్య కేసులో శనివారం కీలక పరిణామం చోటుచేసుకుంది. హత్యకేసు నిందితులని పట్టుకునే క్రమంలో నెల్లూరు రూరల్ పోలీసులు కాల్పులు జరపగా ఈ ఘటనలో నిందితుడితో పాటు, హెడ్ కానిస్టేబుల్‌కి కూడా



తీవ్రగాయాలయ్యాయి. దీంతో వీరిని వెంటనే జీజీహెచ్ ఆస్పత్రికి తరలించారు. నెల్లూరు హౌసింగ్ బోర్డు కాలనీలో పెంచలయ్య అనే వ్యక్తి హత్యకు గురైన సంగతి తెలిసిందే. ముసుగులు ధరించిన దాదాపు తొమ్మిది మంది.. పెంచలయ్య స్కూటీపై వెళ్తుండగా వెంబడించి దారుణంగా హత్య చేశారు. మృతుడు సీపీఎం ఆర్డీటీ కాలనీ శాఖ సభ్యుడు, ప్రజానాట్య మండలి కళాకారుడు. అయితే, ఈ హత్య చేయించింది ఒక మహిళగా తెలుస్తోంది. కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో గంజాయి మాఫియాని నడుపుతున్న అరవ కామాక్షమ్మ అనే మహిళ ఈ హత్యకు ప్రధాన సూత్రధారిగా పోలీసులు భావిస్తున్నారు. కామాక్షమ్మ తొమ్మిది సభ్యుల గంజాయి గ్యాంగ్ తో ఒప్పందం కుదుర్చుకుని పెంచలయ్య హత్యకి పురమాయించినట్టు తెలుస్తోంది. నెల్లూరు నగరంలో రెచ్చిపోతున్న గంజాయి గ్యాంగుల అరాచకాలకు ఇది పరాకాష్టగా నిలుస్తోంది. పెంచలయ్య హత్య విషయం తెలిసిన వెంటనే సీపీఎం నేతలు, కార్యకర్తలు భారీగా ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు చేరుకుని నినాదాలు చేశారు.

# తిరుమల కల్తీనెయ్యి కేసు

## మరో 11మందిని నిందితులుగా చేర్చిన అధికారులు



తిరుమల,,**నవంబర్ 29ప్రజావినికిడి:** తితిదే కల్తీ నెయ్యి కేసులో సీబీఐ నేతృత్వంలోని సిట్ విచారణ వేగవంతం చేసింది. కేసు నమోదు చేసిన సమయంలో 15 మందిని, ఆ తర్వాత 9 మందిని నిందితులుగా పేర్కొన్న సిట్.. తాజాగా మరో 11 మందిని నిందితులుగా చేరుస్తూ నెల్లూరు ఏసీబీ కోర్టులో మెమో దాఖలు చేసింది. వారిలో ఏడుగురు తితిదే ఉద్యోగులు ఉన్నారు. 2019-2024 మధ్య తితిదే కొనుగోలు విభాగంలో పని చేసిన జీఎంలు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లపై సిట్ కేసులు నమోదు చేసింది. గతంలో జీఎంలుగా పని చేసిన జగదీశ్వర్‌రెడ్డి, మురళీకృష్ణ, ఎస్వీ గోశాల పూర్వ డైరెక్టర్ హరినాథ్‌రెడ్డి ఇందులో ఉన్నారు. దీంతో ఈ కేసులో ఇప్పటివరకు పేర్కొన్న నిందితుల సంఖ్య 35కి చేరింది. వారిలో 10 మందిని అరెస్టు చేశారు.

# 16 ఏండ్ల క్రితం ఉద్యమాన్ని మలుపుతిప్పిన దీక్ష

## ఆనాటి రోజులు గుర్తు చేసుకున్న కెటిఆర్, హరీష్

హైదరాబాద్,,**నవంబర్ 29ప్రజావినికిడి:**దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ ఉద్యమం నాటి రోజులను బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక మలుపుగా నిలిచిన రోజు 2009 నవంబర్ 29 అని అన్నారు. రాష్ట్ర సాదనకు 16 ఏండ్ల క్రితం సరిగ్గా



ఇదే రోజు నాంది పలికిందని అన్నారు. తెలంగాణ గమ్యాన్ని మార్చిన చారిత్రాత్మక రోజు అని తెలిపారు.కరీంనగర్‌లో కేసీఆర్‌ను అరెస్టు చేసిన సమయంలో ప్రజల్లో నుంచి వచ్చిన ఆగ్రహ జ్వాలలు తెలంగాణ ఉద్యమానికి కొత్త ఊపు ఇచ్చిందని కేటీఆర్ అన్నారు. ఈ మేరకు అప్పటి పరిస్థితులను గుర్తుచేస్తూ ఆనాడు కరీంనగర్‌లో తీసిన వీడియోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. అలాగే దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ ఉద్యమం నాటి రోజులను బీఆర్‌ఎస్ నేత హరీశ్‌రావు గుర్తుచేసుకున్నారు. 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' నినాదంతో 2009 నవంబర్ 29న ప్రారంభించిన ఆమరణ దీక్ష, ఉద్యమ గతిని మలుపు తిప్పిందని.. సరికొత్త చరిత్రకు నాంది పలికిందని.. తెలంగాణ ఏర్పాటుకు బాటలు వేసిందని తెలిపారు. 'రానే రాదు, కానే కాదు' అన్న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును సబ్బండ వర్గాలను ఏకం చేసి సుసాధ్యం చేసి చూపిన ఘన చరిత కేసీఆర్‌ది అని కొనియాడారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష సాధనకు అలుపెరగని పోరాటం చేసిన చరిత్ర కేసీఆర్‌ది అని అన్నారు.పదవులే కాదు, తెలంగాణ కోసం ప్రాణాలు సైతం త్యాగం చేసేందుకు సిద్ధపడ్డ ధీరత్వం కేసీఆర్‌ది అని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ అజరామర చరిత్రకు వీరోచిత సంతకం కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. నాలుగు కోట్ల ప్రజల్లో మార్మోగే 'జై తెలంగాణ' అనే రణ నినాదం కేసీఆర్ అని అన్నారు.

# ‘డిస్కవర్ ఆంధ్ర’ డాక్యుమెంటరీ

## సాయి దుర్గా తేజ్, నవదీప్ సారథ్యంలో డాక్యుమెంటరీ రూపకల్పన

**ప్రాజెక్టుకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, అటవీ శాఖ పూర్తి సహకారం**

**మన సంస్కృతి, ప్రకృతిని కాపాడుకోవాలని పిలుపునిచ్చిన సాయి తేజ్**




ఆంధ్రప్రదేశ్‌లోని అద్భుతమైన ప్రకృతి అందాలు, అటవీ సంపదను ప్రపంచానికి పరిచయం చేసే లక్ష్యంతో ‘డిస్కవర్ ఆంధ్ర’ అనే డాక్యుమెంటరీ తెరకెక్కుతోంది. శ్రీకాంత్ మన్నెపురి దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాజెక్టుకు సుప్రీం హీరో సాయి దుర్గా తేజ్, యంగ్ హీరో నవదీప్ సారథ్యం వహిస్తున్నారు. ఏపీ అటవీ శాఖ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహకారంతో రూపొందుతున్న ఈ డాక్యుమెంటరీ టైటిల్ గ్లింప్స్‌ను తాజాగా విడుదల చేశారు.

ఈ సందర్భంగా సాయి దుర్గా తేజ్ మాట్లాడుతూ, మన సంస్కృతిని, ప్రకృతిని మనమే కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని పిలుపునిచ్చారు. “మన చుట్టూ ఇన్ని అద్భుతాలు ఉన్నాయా అని ఈ డాక్యుమెంటరీ చూస్తే తప్పక అనిపిస్తుంది. పర్యావరణ పరిరక్షణ కోసం 2020లో ‘గ్రీన్ పాస్’ అనే ఎన్జీవో ప్రారంభించాను. నా ‘రిపబ్లిక్’ సినిమాలో కూడా ఇదే అంశాన్ని చర్చించాం. ఈ డాక్యుమెంటరీకి మణిశర్మ మ్యూజిక్ అందించడం సంతోషంగా ఉంది. ఇలాంటి మంచి ప్రయత్నాలకు ప్రేక్షకులు, మీడియా మద్దతుగా నిలవాలి” అని కోరారు.

హీరో నవదీప్ మాట్లాడుతూ.. ఈ డాక్యుమెంటరీకి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహకారం ఎలా లభించిందో వివరించారు. “ఆంధ్రలోని వైల్డ్‌లైఫ్‌ను ప్రపంచానికి చూపించాలనే తన కోరికను సాయి తేజ్ నాతో పంచుకున్నారు. నేను వెంటనే ఈ విషయాన్ని పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకెళ్లాను. ఆయన తక్షణమే స్పందించి, ప్రాజెక్టుకు అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించేలా చూశారు. 72 నిమిషాల నిడివితో శ్రీకాంత్ రూపొందించిన ఈ డాక్యుమెంటరీ చూసి మన రాష్ట్రంలో ఇన్ని అద్భుతాలు ఉన్నాయా అని అందరూ ఆశ్చర్యపోతారు” అని తెలిపారు.

పడాల సురేందర్ రెడ్డి, శ్రావ్య కూనం సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ డాక్యుమెంటరీ, ఏపీలోని అద్భుతమైన ప్రాంతాలను వెలుగులోకి తీసుకురావాలనే లక్ష్యంతో రూపొందుతోంది.

# ఆంధ్రా కింగ్ నువ్వే అనగానే టెన్షన్ పడ్డాను: ఉపేంద్ర



రామ్ పోతినేని కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం %-%ఆంధ్రా కింగ్ తాలూకా%-%. ఈనెల 28న విడుదలైన ఈ చిత్రం విమర్శకుల నుండి సానుకూల సమీక్షలను అందుకుంది. మహేష్ బాబు పి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో శాండల్‌వుడ్ స్టార్ ఉపేంద్ర కీలక పాత్రలో నటించారు. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. ఈరోజు హైదరాబాద్‌లో నిర్మాతలు విజయోత్సవ సభను నిర్వహించారు.సక్సెస్ మీట్ లో ఉపేంద్ర మాట్లాడుతూ.. తనపై తెలుగు ప్రజల అపారమైన ప్రేమాభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉపేంద్ర మాట్లాడుతూ -%--%ఈ ఆఫర్ రాగానే థ్రిల్లయ్యాను. ఎందుకంటే ఇది బలమైన భావోద్వేగాలతో నిండి ఉంది. నాకు ఉన్న ఏకైక ఆందోళన టైటిల్ గురించి. నేను ఆంధ్రా కింగ్ అని మేకర్స్ అన్నారు. దానికి టెన్షన్ పడ్డాను. నేను %-%ఆంధ్రా కింగ్%-% ఎలా కాగలను? కానీ నేను వచ్చినప్పుడల్లా ఇక్కడి ప్రజలు నన్ను ముక్తకంఠంతో స్వాగతించారు, అందుకే నేను కింగ్‌లా ఫీలయ్యాను. తెలుగు ప్రేక్షకులు పెద్ద హృదయం కలిగి ఉన్నారు. గత 25 సంవత్సరాలుగా నాకు ఈ హృదయపూర్వక స్వాగతం లభిస్తున్నందుకు ఆనందంగా ఉన్నాను%--% అన్నారు.ఇలాంటి అవకాశం కల్పించిన మైత్రి మూవీ మేకర్స్ కు నేను నిజంగా కృతజ్ఞుడను అని ఉపేంద్ర అన్నారు. నా సహ నటులు, సాంకేతిక నిపుణులకు ధన్యవాదాలు. నా అభిమానులు సాగర్, మహాలక్ష్మి (రామ్-భాగ్యశ్రీ) లకు ఆయన బ్లెస్సింగ్స్ అందించారు. ప్రస్తుతం రామ్ , భాగ్యశ్రీ అమెరికాలో ఈ సినిమాను ప్రమోట్ చేస్తున్నారు.. కానీ నేను ఇక్కడే ఉన్నాను అని కూడా తెలిపారు. నిజానికి నేను స్టార్ ని కదా నన్ను యుఎస్ కి పంపాలి అంటూ సరదాగా జోక్ చేసారు ఉప్పీ.



# అనుకోకుండా వచ్చిన ఆఫర్..

## నా జీవితాన్నే మార్చేసింది: కృతి శెట్టి

‘ఉప్పెన’ చిత్రంతో తొలి సినిమాకే ఓవర్‌నైట్ స్టార్‌గా మారిన నటి కృతి శెట్టి, తాను సినీ రంగంలోకి అనుకోకుండా ఎలా అడుగుపెట్టిందీ ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఒకప్పుడు వరుస ఆఫర్లతో దూసుకెళ్లిన ఆమె, ప్రస్తుతం ఫ్లాపులతో సతమతమవుతూ తమిళ చిత్రాలపై దృష్టి సారించారు.తన కెరీర్ ఆరంభం గురించి కృతి మాట్లాడుతూ... “నేనొక కమర్షియల్ యాడ్ ఆడిషన్ కోసం స్టూడియోకి వెళ్లాను. ఆడిషన్ తర్వాత నన్ను తీసుకెళ్లడానికి నాన్న రావాల్సి ఉండగా, ఆయనకు కాస్త ఆలస్యమైంది. ఆ ఖాళీ సమయంలో పక్కనే ఉన్న మరో స్టూడియోలోకి వెళ్లాను. అక్కడ ఒక సినిమా ఆడిషన్స్ జరుగుతున్నాయి. నన్ను చూసిన యూనిట్ సభ్యులు సినిమాల్లో నటిస్తావా? అని అడిగారు. ఏం చెప్పాలో తెలియక మా అమ్మ నంబర్ ఇచ్చి వచ్చేశాను. వాళ్లు అమ్మకు ఫోన్ చేసి ఆడిషన్‌కు పిలిచారు. అలా అనుకోకుండా నాకు ‘ఉప్పెన’ సినిమాలో హీరోయిన్‌గా అవకాశం వచ్చింది. అంతా ఓ కలలా జరిగిపోయింది” అని వివరించారు.‘ఉప్పెన’ బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత కృతి శెట్టికి అవకాశాలు వెల్లువెత్తాయి. నానితో ‘శ్యామ్ సింగ రాయ్’, నాగచైతన్యతో ‘బంగార్రాజు’ చిత్రాలు పర్వాలేదనిపించినా, ఆ తర్వాత వచ్చిన ‘ది వారియర్’, ‘మాచర్ల నియోజకవర్గం’, ‘కస్టడీ’, ‘మనమే’ వంటి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద బోల్తా పడ్డాయి. దీంతో ఆమె కెరీర్ గ్రాఫ్ ఒక్కసారిగా పడిపోయింది. ప్రస్తుతం కొంత గ్యాప్ తీసుకున్న కృతి, కోలీవుడ్‌లో రెండు ప్రాజెక్టులతో బిజీగా ఉంది. ‘వా వాతియార్’, ‘లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ’ అనే చిత్రాల్లో నటిస్తోంది. ఈ సినిమాలపై తమిళ పరిశ్రమలో మంచి అంచనాలున్నాయి. ఈ చిత్రాలతోనైనా కృతి శెట్టి తిరిగి విజయాల బాట పడుతుందేమోనని ఆమె అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# వివరణ ఇచ్చినా కాజోల్ ను వదలని నెటిజన్లు...




బాలీవుడ్ నటి కాజోల్ వివాదంలో చిక్కుకున్నారు. ఓ టాక్ షోలో ఆమె పెళ్లి బంధంపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. పెళ్లికి కూడా ఎక్స్‌పైరీ డేట్ ఉండాలని, అవసరమైతే రెన్యూవల్ చేసుకునే ఆప్షన్ కూడా ఉంటే బాగుంటుందని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

వివరాల్లోకి వెళ్తే, ఓ ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫార్మ్ కోసం కాజోల్, ట్వింకిల్ ఖన్నా కలిసి ఓ చర్చా కార్యక్రమానికి హోస్టులుగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల ప్రసారమైన ఎపిసోడ్‌కు నటులు విక్కీ కౌశల్, కృతి సనన్ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాజోల్.. “నచ్చని వారితో బలవంతంగా జీవించడం ఎందుకు? పెళ్లికి కూడా గడువు తేదీ ఉండాలి కదా” అని వ్యాఖ్యానించారు. దీనికి ట్వింకిల్ మద్దతు పలకగా, విక్కీ, కృతి మాత్రం ఈ అభిప్రాయాన్ని వ్యతిరేకించారు.ఈ వ్యాఖ్యలు క్షణాల్లో వైరల్ కావడంతో నెటిజన్లు కాజోల్, ట్వింకిల్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. వివాహ బంధం విలువను తగ్గించేలా మాట్లాడటం సరికాదని, బాధ్యతగల స్థానంలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సమాజంపై చెడు ప్రభావం చూపుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.విమర్శలు పెరగడంతో కాజోల్, ట్వింకిల్ స్పందించారు. షోలో సరదాగా జరిగిన సంభాషణను సీరియస్‌గా తీసుకోవద్దని కాజోల్ కోరారు. ఇది కేవలం హాస్యం కోసమేనని, మొదటి ఎపిసోడ్ నుంచే డిస్క్లైమర్ ఇస్తున్నామని ట్వింకిల్ వివరణ ఇచ్చారు. అయితే, వారి వివరణను కూడా నెటిజన్లు అంగీకరించడం లేదు. ముందు మాట్లాడి, తర్వాత సరదా అనడం సరికాదని, పబ్లిక్ ప్లాట్‌ఫార్మ్‌లపై మాట్లాడేటప్పుడు బాధ్యతగా ఉండాలని హితవు పలుకుతున్నారు.

# నోబుల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో అల్లు అర్జున్ కూతురు అర్హ

## యంగెస్ట్ చెస్ ట్రైనర్‌గా నోబుల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ గారాలపట్టి అల్లు అర్హ చిన్న వయసులోనే అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. యంగెస్ట్ చెస్ ట్రైనర్‌గా అసాధారణ ప్రతిభ కనబరిచి నోబుల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించుకుంది. ఈ వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళ్తే, అల్లు అర్హ 30 చెస్ పజిల్స్‌ను పరిష్కరించడంలో ఏకంగా 50 మంది విద్యార్థులకు విజయవంతంగా శిక్షణ ఇచ్చింది. ఇంత చిన్న వయసులో ఆమె ప్రదర్శించిన ఈ నైపుణ్యానికి గుర్తింపుగా ఈ రికార్డు దక్కింది. అల్లు అర్జున్ తరచూ పంచుకునే క్యూట్ వీడియోలతో అర్హ ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో సుపరిచితురాలైంది.గతంలో ‘శాకుంతలం’ సినిమాలో బాలనటిగా అరంగేట్రం చేసి తన నటనతో, స్పష్టమైన తెలుగు ఉచ్చారణతో ప్రేక్షకులను, విమర్శకులను ఆకట్టుకుంది. ఇప్పుడు చదువుతో పాటు చదరంగంలోనూ అద్భుత ప్రతిభ కనబరుస్తుండటంతో ఆమెపై ప్రశంసల వర్షం కురుస్తోంది. తండ్రికి తగ్గ కూతురని, అల్లు అర్జున్ స్ఫూర్తిని అర్హ కొనసాగిస్తోందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.




# కార్తి అన్నగారు వస్తారు

## టీజర్.. ఎనర్జీ అదిరింది..!

కోలీవుడ్ స్టార్ కార్తి హీరోగా వస్తున్న కొత్త సినిమా టీజర్ రిలీజైంది. ఈ సినిమాకు తమిళ్ లో వా వాతియార్ అనే టైటిల్ పెట్టగా తెలుగులో అన్నగారు వస్తారు అనే పేరుని ఫిక్స్ చేశారు. నలన్ కుమారస్వామి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ వా వాతియార్ అదే అన్నగారు వస్తారు సినిమాను స్టూడియో గ్రీన్ బ్యానర్ లో కే.యి జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. అన్నగారు వస్తారు సినిమాలో కార్తి సరసన కృతి శెట్టి హీరోయిన్ గా నటిస్తుంది. సంతోష్ నారాయణన్ మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమా టీజర్ ని ఒక సాంగ్ బిట్ రూపంలో రిలీజ్ చేశారు.సినిమాలో పోలీస్ గా నటిస్తున్న కార్తీ అలా కార్ దిగి రాగానే అతనికి వెల్కం చెబుతున్న సందర్భంలో వెనుక మ్యూజిక్.. కార్తి గ్రేస్ ఫుల్ స్టెప్స్ అబ్బా ఫ్యాన్స్ కి అయితే సూపర్ అనిపించేస్తుంది. ఇక మ్యూజిక్ వస్తూనే కార్తి డ్యాన్స్ చేస్తూనే మధ్య మధ్యలో సినిమా కాన్సెప్ట్ కి సంబందించిన కొన్ని కట్ షాట్స్ వేశారు. ఫైనల్ గా మణిసార్ అనుకుంటూ కార్తి వెళ్తాడు. సో మరో క్రేజీ పోలీస్ స్టోరీతో కార్తి అన్నగారు వస్తారు సినిమాతో వస్తున్నారు.ఈ సినిమాలో కార్తి ఎనర్జిటిక్ గా కనిపించేలా ఉన్నారు. అఫ్కోర్స్ అన్ని సినిమాలకు ఆయన ఎనర్జీ అదిరిపోతుంది. కానీ పోలీస్ గెటప్ లో కార్తి హెయిర్ కట్, ఆయన స్టైల్ అంతా కొత్తగా ఉంది. అదే ఎనర్జీగా మారి స్క్రీన్ మీద అందంగా కనిపిస్తుంది. ఇక జస్ట్ టీజర్ తోనే సినిమా ఎలా ఉంటుందో శాంపిల్ చూపించారు మేకర్స్. తప్పకుండా అన్నగారు వస్తారు కార్తి ఫ్యాన్స్ కి ఒక మంచి మాస్ ఫీస్ట్ అందించేలా ఉందనిపిస్తుంది.

# అఖండ-2 టీజర్ కు అదిరిపోయే రెస్పాన్స్



నటసింహం నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కలయికలో రూపొందుతున్న భారీ చిత్రం ‘అఖండ 2’ నుంచి పవర్ఫుల్ టీజర్ విడుదలైంది. ‘అఖండ 2 మ్యాసివ్ తాండవం’ పేరుతో విడుదలైన ఈ టీజర్‌కు ప్రేక్షకుల నుంచి, ముఖ్యంగా అభిమానుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. సోషల్ మీడియాలో ఈ టీజర్ ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉంది.

“చెడు ఎక్కడ జరిగినా దేవుడు ఏదో ఒక రూపంలో ప్రత్యక్షమవుతాడు.. బీ బ్రేవ్” అంటూ బాలకృష్ణ తనదైన శైలిలో చెప్పిన డైలాగ్ టీజర్‌కు హైలైట్‌గా నిలిచింది. టీజర్‌లోని యాక్షన్ సన్నివేశాలు, విజువల్స్, నేపథ్య సంగీతం సినిమాపై అంచనాలను భారీగా పెంచాయి. గతంలో సంచలన విజయం సాధించిన ‘అఖండ’ చిత్రానికి సీక్వెల్‌గా ఈ సినిమా తెరకెక్కుతోంది.

హైదరాబాద్‌లో చిత్ర బృందం ప్రీ రిలీజ్ వేడుకను ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా టీజర్‌ను సోషల్ మీడియా వేదికగా విడుదల చేసింది. ఈ చిత్రాన్ని డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇదివరకే ప్రకటించారు. తాజా టీజర్‌తో సినిమాపై ఉన్న అంచనాలు రెట్టింపు అయ్యాయి

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613